ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 12, ఫిబ్రవరి 2026 16 పేజీలు



# ఓటెత్తిన పట్నం!

జిల్లాలో 82.30శాతం పోలింగ్ నమోదు...

## కల్లూరులో అత్యధిక, సత్తుపల్లిలో అత్యల్ప పోలింగ్

2వ పేజీలో...



**పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరిన ఓటర్లు**

**ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు**

**పట్టణాల్లో అధికార పార్టీదే పై చేయి**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం, వైరా, సత్తుపల్లి, మధిర,కల్లూరు మున్సిపాలిటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలతో పాటు కొత్తగూడెం కార్పొరేషన్ లో బుధవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.. అక్కడక్కడ చిన్న సంఘటనలు మినహా పోలింగ్ మొత్తం ప్రశాంతంగా జరిగింది. బుధవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. నిర్ణీత సమయం లోపు పోలింగ్ కేంద్రాల ఆవరణలో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు అవకాశం ఇచ్చారు.

పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు.. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నిర్ణీత సమయం సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ముగియాల్సి ఉండగా అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూలో నిలబడిన ఓటర్లందరికి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు. వృద్ధుల నుండి యువత వరకు ఓటర్లు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.. అని మున్సిపాలిటీలలో కూడా ఓటర్లు అధికార



2వ పేజీలో...

## పాల్వంచ పోలీస్ స్టేషన్లో.. ఉద్రిక్తత

**పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించిన ఎమ్మెల్యే**

**భారీగా మోహరించిన సిపిఐ కార్యకర్తలు**

**మైనార్టీ మహిళను నిర్బంధించడంపై ఎమ్మెల్యే ఆగ్రహం**

కొత్తగూడెం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా పాల్వంచలోని పోలింగ్ కేంద్రంలో మైనార్టీ మహిళ దొంగ ఓటు వేయడానికి వచ్చిందని కారణంతో పాల్వంచ సీఐ సతీష్ ఆమెను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి నాలుగు గంటల పాటు నిర్బంధించారు. ఈ సంఘటనపై సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా పాల్వంచ సిఐని అసలు ఏ కారణంతో మైనార్టీ



16 లో..

## పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

### పోలింగ్ కేంద్రాల వద్దగట్టి పోలీసు భద్రత

**ఏసీపీ వసుంధర యాదవ్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ**

సత్తుపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త నియోజకవర్గంలో బుధవారం జరిగిన



16వ పేజీలో...

# ఓటెత్తిన పట్నం.....!

## మొదటి పేజీ తరువాయి..

పార్టీ వైపే మొగ్గు చూపినట్లుగా కనిపించింది. ఎదులాపురంలోని పలు వార్డులలో స్వల్ప తోపులాటలు జరగగా మొత్తం మీద ఎన్నికల ప్రశాంతంగా ముగిశాయి.

### కల్లూరులో అత్యధికం సత్తుపల్లిలో అత్యల్పం పోలింగ్ నమోదు....

జిల్లాలో 5 మున్సిపాలిటీలలో కల్లూరు మున్సిపాలిటీలో అత్యధికంగా 86.97!! పోలింగ్ నమోదయింది..ఆ తర్వాత ఏదులపురంలో 85.35!!, వైరాలో 83.60!!, మధిరలో 77.88!! నమోదు కాగా తక్కువగా సత్తుపల్లిలో 77.44!!, పోలింగ్ నమోదయింది... ఏదులాపురం మున్సిపాలిటీ లో 31 వార్డుల గాను 67 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయగా 43,811 మంది ఓటర్ల గాను 37,391 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైరాలో 20 వార్డుల గాను 41 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయగా 24,649 మంది ఓటర్లు ఉండగా వీరిలో 20,639 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అదేవిధంగా సత్తుపల్లి మున్సిపాలిటీలోని 23 వార్డులకు గాను 48 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయగా 28,830 ఓటర్ల గాను 22,326 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కల్లూరు లోని 20 వార్డులలో 40 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయగా మొత్తం ఓటర్లు 18,886 మంది ఉండగా వీరిలో 16,408 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మది ర మున్సిపాలిటీలో 22 వార్డుల గాను 44 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయగా మొత్తం ఓటర్లు 25, 679 మంది ఉండగా వీరిలో 20, వేల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు జిల్లాలో 5 మున్సిపాలిటీలలో 116 వార్డుల గాను 240 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయగా మొత్తం ఓటర్లు 1, 41, 875 మంది ఉండగా వీరిలో 1,16,764మంది అంటే 82.30!! మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### గంటల వారీగా పోలింగ్ శాతం.....

జిల్లాలో జిల్లాలో 5 మున్సిపాలిటీలో గంటల వారీగా పోలింగ్ శాతం ఈ విధంగా నమోదయింది. ఉదయం 9 గంటల వరకు ఏ దులాపురం మున్సిపాలిటీలో 15.65!!, వైరా మున్సి పాలిటీలో 14.52!!,సత్తుపల్లిలో 14.92,కల్లూరులో 17.25!! మధిరలో 9.71!! నమోదు కాగా 11 గంటలకు ఏ దులాపురంలో 40.19!!, వైరాలో 38.15!!,సత్తుపల్లిలో 12.06!!,కల్లూరులో 45.05!!, మధిరలో 30.64!! మధ్యాహ్నం 1గంటలకు ఏ దులాపురంలో 64.24!!, వైరాలో 61.08!!, సత్తుపల్లిలో 52.54!!, కల్లూరులో 66.94!!, మధిరలో 59.41!!, మధ్యాహ్నం 3 గంటలకు ఏదులాపురంలో 77.48!!, వైరాలో 74.47, సత్తుపల్లిలో 66.41!!,కల్లూరులో 77.52!!, మధిరలో 67.63!! ఓటింగ్ నమోదయింది.. సాయంత్రం 5 గంటల వరకు ఏదులాపురం మున్సిపాలిటీలో 85.35!!, వైరా మున్సిపాలిటీలో 83.60!!,సత్తుపల్లి మున్సిపాలిటీలో 77.44!!, కల్లూరు మున్సిపాలిటీలో 86.97!!, మధిర మున్సిపాలిటీలో 77.88!!, పోలింగ్ నమోదయింది.

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్....

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళి ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. పలు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పించిన వసతులను పరిశీలించారు.ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ మానటరింగ్ శ్క్రీ నుండి మున్సిపల్ ఎన్నికల సరళి ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు పవన్ కుమార్ లు పరిశీలించారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మధిర మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఇందిరా డైరీ పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు అదేవిధంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం తెల్దారు పల్లిలోని 16వ డివిజన్లో తన ఓటు హక్కును వినియోగించుకోగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మోలానా ముత్తగూడెంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఎదులాపురంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.. ....

### కౌంటింగ్ కేంద్రాలకు తరలించిన బ్యాలెట్ బాక్సులు

జిల్లాలో జిల్లాలో 5 మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.. సంబంధిత బ్యాలెట్ బాక్సును పోలింగ్ కేంద్రాల నుండి పోలీసు బందోబస్తు మధ్య కౌంటింగ్ కేంద్రాలకు తరలించారు. మున్సిపాలిటీ పరిధిలో బ్యాలెట్ బాక్స్ లను కౌంటింగ్ కేంద్రమైన ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలకు తరలించారు. అదే విధంగా కల్లూరు మున్సిపాలిటీకి సంబంధించి కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు, మధిర మున్సిపాలిటీ కి సంబంధించి కౌంటింగ్ కేంద్రమైన కాజీపురిలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు, వైరా మున్సిపాలిటీకి సంబంధించిన బ్యాలెట్ బాక్స్ లను కౌంటింగ్ కేంద్రమైన వెటర్నరీ హాస్పిటల్ కు, సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధికి సంబంధించిన బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రమైన జ్యోతి నిలయం కు తరలించారు. ఈనెల 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది .ఈ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాటు చేస్తుంది.

# పాల్వంచ పోలీస్ స్టేషన్లో ఉద్రిక్తత

## మొదటి పేజీ తరువాయి..

మహిళలను తీసుకొచ్చారని వివరణ కోరగా సదర సిఐ దురుసుగా ప్రవర్తించాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హుటాహుటిన పాల్వంచ పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు తమకు సరైన సమాధానం కావాలని మైనార్టీ మహిళలు నాలుగు గంటలపాటు నిర్బంధించడం ఏమిటని నిలదీశారు సతీష్ ను ఫోన్లో వివరణ కోరెందుకు ప్రయత్నించగా ఆయన స్పందించకపోవడంతో ఎమ్మెల్యే మరింతగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎమ్మెల్యే తో మాట్లాడారు. విషయాన్ని వివరించి సర్ది చెప్పడంతో ఎమ్మెల్యే ఆందోళన నిర్మించారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పోలీస్ స్టేషన్లో మోహరించారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

**భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం జడ్పి ఉన్నత పాఠశాల, హనుమాన్ నగర్‌లోని మాస్టర్ మైండ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి సందర్శించి ఏర్పాట్లు, ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 52,726 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని తెలిపారు. వీరిలో 26,786 మంది పురుషులు, 25,936 మంది మహిళలు, ఇతరులు 4 మంది ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం 30 వార్డులకు 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం 104 మంది ప్రెసైడింగ్ అధికారులు, 104 మంది అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులు, 312 మంది ఇతర పోలింగ్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని వివరించారు.అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించి వెబ్‌కాస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. 86 పోలింగ్ కేంద్రాల్లో 149 వెబ్‌కాస్టింగ్ యూనిట్ల ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. కొన్ని కేంద్రాల్లో లోపల మరియు బయట రెండు చోట్లా వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా కొనసాగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసు, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ సిబ్బంది శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలి

## జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ

**భూపాలపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు నియమితులైన కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. కౌంటింగ్ విధులకు నియమించ బడిన సిబ్బందిని వారి సంబంధిత అధికారులు రెండు రోజులపాటు విధుల నుండి విడుదల చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ శిక్షణ తరగతి 12.02.2026 తేదీన ఉదయం 10:30 గంటలకు అంబేద్కర్ స్టేడియంలోని మినీ ఫంక్షన్ హాల్, భూపాలపల్లిలో నిర్వహించబడుతుందని తెలిపారు. నియమితులైన సిబ్బంది అందరూ సమయానికి హాజరై శిక్షణలో పాల్గొనాలని సూచించారు. అలాగే కౌంటింగ్ విధులు 13 తేదీన ఉదయం 7:00 గంటలకు అదే ప్రాంగణంలో ప్రారంభమవుతాయని, అందరూ తప్పనిసరిగా హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరి సహకారం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:**





మహబూ బాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమ తమ ఓటుహక్కును వినియోగించు కున్నారు. మున్సిపాలిటిలోని 13వ వార్డు ఎంపిపిఎస్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. 35వ వార్డులో ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షురాలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ 19వ వార్డులో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుండి ప్రారంభమైన పోలింగ్‌లో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

# ఒత్తిడిని జయిస్తేనే ఉన్నత భవిష్యత్తు

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

విద్యార్థులు సానుకూల ఒత్తిడిని జయిస్తేనే లక్ష్యాలను సాధించగలరని మోటివేషనల్ స్పీకర్ కాజాంపురం దామోదర్ అన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతిభను గుర్తించి నిరంతర సాధనతో ముందుకు సాగాలని సూచించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ చదువుతోపాటు విలువలు, వ్యక్తిత్వవికాసం అవసరమన్నారు. ఆత్మవిశ్వాసంతో నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డా. నహీదా పర్వీన్, దామెర నర్సయ్య, తేరాల యుగంధర్, శ్యామ్ పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**



కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 62మంది యువ విద్యార్థినులను సురక్షితమైన విజయవంతమైన భవిష్యత్తుకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో సైబర్ సెక్యూరిటీ సాఫ్ట్ స్కిల్స్ పై మూడు వారాల శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. రమణ, అలాగే డాక్టర్ ఎం.డి. ఆసిమ్ ఇక్బాల్, అదనపు కంట్రోలర్, కాకతీయ విశ్వవిద్యాలయం హాజరయ్యారు. గౌరవ అతిథులుగా షేక్ పాషా, సీనియర్ మేనేజర్, ఐసెట్ అకాడమీ, శ్రీ బోధిసత్వ కుందు, ట్రైనర్ పాల్గొన్నారు. వారు నేటి డిజిటల్ ప్రపంచంలో సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఎం.రేఖశ్రీ, డి.భాగ్యలక్ష్మి, డా.పి.సంతోష్ కుమార్ సమన్వయం చేస్తున్నారు.

# ఆత్మవిశ్వాసమే లక్ష్య సాధనకు ప్రధాన ఆయుధం

### భయం వీడితే జయం మనదే
### సమయాన్ని గమనిస్తూ పరీక్షలు రాయాలి
### మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ సోహెల్ అహ్మద్

కారేపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

విద్యార్థులు ఆత్మవిశ్వాసమే లక్ష్యసాధనకు సాధనకు ప్రధాన ఆయుధంగా మార్చుకోవాలని ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ సోహెల్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి మోడల్ పాఠశాలలో బుధవారం ఇంటర్ పదవ తరగతి విద్యార్థులకు జిల్లా వైద్య శాఖ అధికారి బి రామారావ లు సంయుక్తంగా ఇంటర్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి గురికాకుండా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలు వ్రాసే సమయంలో విద్యార్థులు ప్రధానంగా సమయాన్ని గమనిస్తూ పరీక్షలు రాయాల్సి ఉంటుందని విద్యార్థులు పరీక్షలంటే ఎటువంటి ఆందోళన, భయపడాల్సిన అవసరం లేదని అన్నారు బాల్య దశలో ఉన్నప్పుడు పిల్లలు తల్లిదండ్రులతోనూ, ఇతర వ్యక్తులతోనూ, సామాజిక పరిస్థితులతోనూ సరైన సర్దుబాటు ధోరణి అలవర్చుకోకపోవటం చేత వ్యక్తిత్వ లోపాలు ఏర్పడే అవకాశాలున్నాయన్నారు. ఈగో, సూపర్ ఈగోల మధ్య సంఘర్షణ ఏర్పడటం వల్ల ఇటువంటి పరిస్థితి ఉత్పన్నమవుతుందన్నారు. ఇలాంటి వారినే సైకాలజీలో న్యూరోటిక్ పర్సనాలిటీస్ అంటారన్నారు. వీరిలో అకారణ భయాలు, ఆందోళనలు, హైపోఖాండ్రియా వంటి లక్షణాలు కలుగుతుంటాయన్నారు. వీరికి పరీక్షలు సమీపిస్తున్నాయి అనగానే భయాందోళనలు కమ్ముకుంటాయని దీనినే యాంగ్జయిటీ న్యూరోసిస్ అంటారన్నారు. ఊపిరి సరిగ్గా తీసుకోలేకపోవటం, ఛాతి నొప్పి, చెమటలు పట్టడం, నిస్సత్తువ, కడుపునొప్పి, తలనొప్పి, పళ్ళు పెరగటం, నోరు, పెదాలు ఎండిపోవటం, కండరాలు బిగపట్టేయటం, అరచేతులు, అరికాళ్ల చెమ్మబారటం వంటి సొమాటిక్ లక్షణాలు కన్పిస్తాయని వివరించారు. కాబట్టి భయం వీడితే జయం మనదేనని.. ఆత్మ విశ్వాసమే లక్ష్యసాధనకు ప్రధాన ఆయుధంఅన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితులు, సన్నిహితుల సూచనలు, ప్రణాళికాబద్ధ ప్రిపరేషన్ దోహద పడతాయన్నారు. భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షా హాల్లోకి వెళ్లగలిగితే సగం విజయంసాధించినట్లేనన్నారు. మనసును ప్రశాంతంగా ఉంచుకుని ఒత్తిడికి గురికాకుండా పరీక్ష హాల్లో ప్రశ్నపత్రం తీసుకోగానే క్షుణ్ణంగా చదివి వెంటనే ఓ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. బాగా వచ్చిన ప్రశ్నలు, కొద్ది లోపంతో వచ్చిన ప్రశ్నలు, రాని ప్రశ్నలను గుర్తించాలని, మొదట బాగా వచ్చిన ప్రశ్నలనే రాయాలన్నారు. తరువాత కొద్ది లోపంతో వచ్చిన ప్రశ్నలు ఆ తరువాత మిగతావాటి గురించి ఆలోచించాలని తెలిపారు. సమయాన్ని గమనిస్తూ అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయగలిగేలా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, వైస్



# స్కూల్ బిల్డింగ్ పై పడిపోయిన వృక్షం

### అనుమతులు లేకుండానే నరికివేత
### అనుమతి తీసుకోవాలన్న ఎంఈఓ మాటలు బేకాతర్!

కారేపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

పచ్చదనం పరిశుభ్రత పేరుతో ప్రభుత్వం లక్షలాది రూపాయలు హరితహారం పేరుతో ఖర్చు చేస్తుంటే మరొకవైపు ఎలాంటి అనుమతులు లేకుండా ఉన్న చెట్లను తొలగిస్తున్న వైనం ఇది. చెట్టు తొలగించాలంటే అటవీ శాఖ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయిందనే చందన్ల పాఠశాల ప్రహరీ గోడ కోసమని పాఠశాల హద్దుపై ఉన్న చెట్టును నరికేస్తే ఆ చెట్టు పూర్తిగా స్కూల్ బిల్డింగ్ పై ఒరిగి స్లాబ్ కు నష్టం చేకూర్చిన ఘటన సింగరేణి మండలం రావోజి తండా గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి రా ఓ జి తండా గ్రామ యందు గల ప్రాథమిక పాఠశాల యందు స్కూల్ బిల్డింగు ఉన్నది. అయితే స్కూలుకు సంబంధించి ప్రహరీ గోడ ఏర్పాటుకు ఇటీవల ఐదు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. అయితే పాఠశాల హద్దుల పై చెట్లు ఉన్నాయి. విద్యార్థులకు చల్లదనం ఉండాలని లక్ష్యంతోనే కొన్ని సంవత్సరాల క్రితం ఆ చెట్లను నాటారు. అయితే సంబంధిత ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టిన వ్యక్తి చెట్లను తొలగించే ప్రక్రియ ప్రారంభించాడు. అయితే పెద్ద వృక్షం నరికే క్రమంలో ఎంఈఓ జయరాజుకు తెలుపగా ఎంపీడీవో ఇతర అధికారుల అనుమతి తీసుకొని చెట్టు తొలగించాల్సి ఉంటుందని అన్నారు. ఎవరి అనుమతి తీసుకోకుండానే మంగళవారం సాయంకాలం చెట్టును నరికి వేసే క్రమంలో ఆ చెట్టు కాస్త స్కూల్ బిల్డింగు పై పడిపోయింది. దీంతో స్కూల్ బిల్డింగుకు నష్టం వాటిల్లింది. ఈ విషయమై ఎంఈఓ జయరాజు ను వివరణ అడగ్గా చెట్లను తొలగించమని మేము చెప్పలేదని అధికారుల అనుమతి తీసుకోవాలని చెప్పిన వినిపించుకోలేదన్నారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టనున్నట్టు పేర్కొన్నారు. అయితే చెట్లు తొలగించిన వ్యక్తి హడావుడిగా గ్రామపంచాయతీ తీర్మానం చేసినట్లుగా అనుమతి తీసుకోవడం కొసమెరుపు.



# మృతువు ఓడిలో కన్నతల్లి..

### సామాజిక బాధ్యతగా ఓటును వినియోగించుకున్న తనయుడు

జమ్మికుంట/హుజురాబాద్ ప్రభాతవార్త:

నవమాసలు మోసి, పెంచి, పెద్దచేసిన తల్లి మృత్యువత పడగ పుట్టేడు దుఖ:oలో ఉన్న ఆ కుటుంబం రాజ్యాంగం కలిపించిన ఓటు హక్కును సామాజిక బాధ్యతగా పరిగణించి, వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఓ తనయుడు తల్లి మృతదేహం ఇంటి ముందు ఉండగానే ఆ సమీపనే ఉన్న పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటును వినియోగించుకున్న సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో గల 18వ వార్డులో చోటుచేసుకుంది. పూర్తి వివరాలోకి వెళితే బుధవారం రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతుండగా జమ్మికుంట మున్సిపాలిటీలో తెల్లవారుతే ఎన్నికలు ఉండగా మంగళవారం రాత్రి రాజ్‌బీ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మృత్యు వార్తను అందుకున్న కుటుంబీకులు, బంధువుల హుటహుటిన కొత్తపెల్లికి చెరుకున్నారు. ఉదయం పది గంటల ప్రాంతంలో మృతురాలు రాజ్‌బీ తనయుడు ఎండీ.ఈస్మయిల్, ఇద్దరు మహిళలు పుట్టెడు దుఖ:న్ని కడుపులో పెట్టుకొని, తల్లి చనిపోయిన బాధను దిగమింగుకుని, కొత్తపెల్లిలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రానికి వచ్చి బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకున్న సంఘటన ఆ ప్రాంతంలో పలువురుని కంటతడి పెట్టించింది. రాజ్యాంగం కల్పించిన స్ఫూర్తితో ఆ యువకుడు, వారి కుటుంబ సభ్యులు ఓటు హక్కును ఉపయోగించుకోవడం పట్ల పలువురు అభినదంనలు తెలిపారు. వారి తల్లిగారి మృతికి నివాళులు అర్పించారు. ఏది ఏమైనప్పటికీ భారత గడ్డపై పుట్టిన ప్రతీ భారతీయుడు ఓటు హక్కును సదిన్వియోగం చేసుకోవాల్సిందే.



# నేరాలు-దారుణాలు

# సాగర్ కెనాల్ లో గుర్తు తెలియని మృతదేహం

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 11(ప్రభాత వార్త)



గుర్తుతెలియని మగ మనిషి మృతదేహం బుధవారం విలీశి కెనాల్ లో కొట్టుకొని వస్తుండగా అన్నం శ్రీనివాస్ సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి గడియందు భద్రపరచడమైనది. నీలం రంగు ఫుల్ హ్యాండ్ షర్ట్ నడుముకి ఎర్రనీ తువాలు నల్ల రంగు లుంగీ మనిషి ఎత్తు 5.3 . చామనఛాయా రంగులో కలడు. వయసు సుమారు 50నుండి 55 సంవత్సరాలు వరకు ఉండును. మరణించిన మనిషి ఎవరికైనా తెలిసినచో ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగలరని తెలిపారు

# విజయనగరంలో పెట్రోల్ బంక్ పై దాడికేసులో ఆరుగురు అరెస్టు

### మణుగూరు సీఐ పాటి నాగ బాబు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:

మణుగూరు మండలం లోని విజయనగరం గ్రామం లో జీ సీ సీ పెట్రోల్ బంక్ పై దాడి చేసిన కేసులో ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు



చేసి అరెస్టు చేసినట్లు బుధవారం మణుగూరు సీఐ పాటి నాగబాబు తెలిపారు. మణుగూరు సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 8న తేదీ రాత్రి కొందరు వ్యక్తులు మణుగూరు మండలం లోని రామానుజవరం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సహకార సంస్థ పెట్రోల్ బంకును ధ్వసం చేయగా బంక్ మేనేజర్ లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మణుగూరు డిఎస్పీ వి. రవీంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఈ ఘటనపై విచారణ జరిపి ఏ1గా పాయం ధనిఅన్వేష్, ఏ2 గనిబోయిన సాత్విక్, ఏ3 తాటి సాగర్, ఏ4 కంటెం భాస్కర్, ఏ5 గనిబోయిన నగేష్, ఏ6 కూరం వంశీ లపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కేసు లో ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు, అదే విధంగా 4బైక్ లు, రూ.1000నగదు, కొంత బంక్ సామాగ్రి వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

# వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి..

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని గంగిపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ యువజన నాయకుడు ముక్కెర లక్ష్మీ సతీష్ దంపతుల కూతురు అనుకృతిక నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో బుధవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బెజ్జంకి మార్కెట్ చైర్మన్ పులి కృష్ణ , రామోడి శ్రీనివాస్ రెడ్డి, గసగంటి సంపత్, గుడాల మహేందర్, కొండ్ర సురేష్, పులి రాజు, మండల కాంగ్రెస్ పాల్గొన్నారు.



# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి: ఎస్ఎఫ్ఐ



**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం భద్రాచలం డివిజన్ కేంద్రం లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి కొప్పుల రవీందర్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 129 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక చట్టాలు హక్కులను హరించారని ఆయన ఆరోపించారు. దీంతో కనీస వేతన చట్టం,సామాజిక భద్రత,సమ్మె చేసుకునే హక్కు,సంఘం పెట్టే హక్కు లేకుండా పోతుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చి వ్యవసాయ కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తుందని, విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించాలని రైతు వ్యతిరేక చట్టాలు దొడ్డి దారిన తీసుకరావడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. ఇది కార్మిక వర్గానికి భారత దేశ ప్రజలకి తీరని నష్టమని అన్నారు.ఈ నెల 12న దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్ని గంటలు పని ఉండాలో ఎప్పుడు విరామం ఉండాలో ఎంత స్పీడ్ ఓవర్ టైం ఉండాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుందని పేర్కొన్నారు మే డే స్ఫూర్తి పోరాడి సాధించుకున 8 గంటల పని దినం యొక్క పోరాట స్ఫూర్తి వీటిని కార్మిక వర్గానికి తెలియకుండా చేసే ప్రయత్నాలకు పూనుకున్నారని మన రాష్ట్రంతో పాటు ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో పని దినాన్ని 10 గంటలకు స్పీడ్ ఓవర్ టైమ్స్ ను 12 గంటలకు పెంచుతూ చట్ట సవరణలు చేశారు ఈ లేబర్ కోర్టులో ఈఎస్ఐ పిఎఫ్ గ్రాటివిటీ పెన్షన్ మరియు ప్రస్తుత ప్రయోజనాలు వంటి అన్ని ప్రయోజనాలను మింగేస్తుంది. ఇవి అమలు అయితే అధిక శాతం కార్మికులకు చట్టపరంగా సామాజిక భద్రత పరిధి నుండి ఇంటి వేయబడతారు లేబర్ కోర్ల వల్ల ఆ సంఘటితరంగా కార్మికులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయని వెల్ఫేర్ బోర్డులో పేర్కొన్న పథకాలు ఎలా లభిస్తాయి అనే అంశంలోనే లేబర్ కోర్సులో నిర్దిష్టమైన ప్రస్తావన లేదు అలాగే అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి వివో ఏ ఆర్ పి ఉపాధి హామీ నేషనల్ హెల్త్ మిషన్ కార్మికులకు లాంటి స్కీంలతో పనిచేస్తున్న వారిని కనీసం కార్మికులకు కూడా గుర్తించటం లేదు. కార్పొరేట్ యజమానులు కార్మికుల శ్రమను దేశ సంపదను యదేచ్ఛగా దోచుకునేందుకు బానిసత్వంలోకి నెట్ ఎందుకు ఈ 4 లేబర్ కోడ్ లు దోహదం చేస్తాయి.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్ అజయ్ సందీప్ అరుణ్ సైజులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెతో కార్మిక ఐక్యత సత్తా చాటాలి..!

**- సిఐటియు జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి**

**- అఖిలపక్ష కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం**




**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మిక కర్షక ఐక్యత సత్త చాటే విధంగా ప్రతి కార్మికుడు నేడు జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎంబి నర్సా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చందర్రావు భవనంలో జరిగిన అఖిలపక్ష కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చికాగో నగరంలో జరిగిన వీరోచిత పోరాటంతో కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని మోది కాలరాస్తు 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. చేసే పనికి భద్రత లేకపోగా సమాన పనికి సమాన వేతనం కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల స్థానంలో కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరిస్తున్నారని దుయ్యబట్టారు. కార్మికులను వంచిస్తున్న మోదీ సర్కార్ కి బుద్ధి రావాలంటే అన్ని కార్మిక సంఘాలు ఒకతాటిపైకి వచ్చి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. నేడు జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని కార్మిక ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల నుండి కార్మిక మహా ప్రదర్శన ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ మహా ప్రదర్శనలో కార్మిక సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పట్టణవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు షాప్ గుమస్తాల సంఘం ఫుట్పాత్ వర్కర్ల సంఘం ప్రభుత్వ ప్రవేట్ అసంఘటిత కార్మికుల సభ్యులు స్కీం వర్కర్లు ఈ సమ్మెలో విధిగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అంతేకాకుండా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న మోదీకి బుద్ధి రావాలంటే వ్యవసాయ కార్మికులు సైతం పెద్ద సంఖ్యలో సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు సీనియర్ నాయకులు నకిరేకంటి నాగరాజు అధ్యక్షత వహించగా ఎర్రం శెట్టి వెంకట రామారావు కొలగాని రమేష్ అంబోజిరత్నం ఏఐటీయూసీ నాయకులు సాధన పల్లి సతీష్ ఏడుకొండలు ప్రజాపంద మాస్ లైన్ నాయకులు కచ్చేలా కల్పన మునిగేల శివప్రసాద్ వీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు ప్రేమ్ కుమార్ ఐఎన్టియుసి నాయకులు సింగు తదితరులు పాల్గొన్నారు.

# నెత్తురోడుతున్న రహదారి

**- దుమ్ముగూడెం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ ప్రాణం గాలిలోకి**

**- భద్రాచలం - చర్ల రహదారిపై ఇంకా ఎన్ని ప్రాణాలు గాలిలో కలిసేదాకా పట్టించుకోరని ప్రశ్నిస్తున్న ప్రజలు**





**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** భద్రాచలం చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి వివరాల్లోకెళ్తే చర్ల మండలం బి ఎస్ రామయ్య నగర్ గ్రామానికి చెందిన కొట్టెం కమల(30) ములకపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందింది మృతురాలు భర్త రాజు కుమారుడు సతీష్ తో ద్విచక్ర వాహనంపై దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామంలోని తమ బంధువుల ఇంటి వద్దకు వెళ్తుండగా మార్గమధ్యలో దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామం వద్ద భద్రాచలం వైపు నుండి చర్ల వైపు సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ మోటార్ సైకిల్ హేండిల్ కు ఢీ కొట్టింది దీంతో మోటార్ సైకిల్ పై నున్న రాజు కమల కుమారుడు సతీష్ లు కింది పడిపోగా కమల తలపై నుండి లారీ వెళ్లడంతో కమలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది మృతురాలు అత్త పార్వతి దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ప్రమాదానికి కారకుడైన మణుగూరు మండలం శివలింగాపురం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ షేక్ జాన్ పాషా పై దుమ్ముగూడెం ఎస్ఐ గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**- ఇంకా ఎంతమంది ప్రాణాలు పోవాలి అని ప్రశ్నిస్తున్న ప్రజలు...**

భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుని అనేక ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి అలాగే విపరీతంగా తిరుగుతున్న ఇసుక లారీల వల్ల కూడా అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి ఇంకా ఎంతమంది ప్రాణాలు గాలిలో కలిసిపోయేదాకా ప్రజాప్రతినిధులు గాని అధికారులు గాని ఈ రోడ్డును నిర్మిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు బుధవారం ములకపాడు గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చర్ల మండలం నికి చెందిన ఒక మహిళ ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి ఆ ప్రమాదం చూసిన వారంతా తీవ్ర విషాదానికి భావోద్వేగానికి గురయ్యారు ఇసుక లారీలు వల్ల రహదారి మొత్తం గోతుల మయమై శిథిలావస్థకు చేరుకుంటే అధికారులకు పట్టింపు లేదా అని ప్రజా సమస్యను గాలిలోకి వదిలేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు నిత్యం వేలాదిమంది ఈ రహదారిపై ప్రయాణాలు సాగిస్తుంటే తిరిగి ఇంటికి చేరుకుంటామా లేదా అని ఆందోళనకు గురవుతున్నారు భద్రాచలం డివిజన్ లోనే అతి ప్రధాన రహదారి అయిన భద్రాచలం చర్ల ప్రధాన రహదారిని పునర్ నిర్మించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని ఈ ప్రాంతవాసులు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.




# కళాభారతి బ్రోచర్ ఆవిష్కరణ..

**- ఆవిష్కరించిన భద్రాద్రి దేవస్థానం ఈవో దామోదర్ రావు**

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**




భద్రాద్రి కళాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 24వ భద్రాద్రి కళాభారతి నాటకోత్సవ సాంస్కృతిక సంబరాలు కు సంబంధించిన బ్రోచర్లను భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే. దామోదర్ రావు ఆవిష్కరించారు. బుధవారం భద్రాద్రి కళాభారతి ఫౌండ్ సెక్రటరీ అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక జీయర్ మఠం నందు ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టగా... అతిథులు మాట్లాడుతూ, ఈ నాటకోత్సవాలు ఫిబ్రవరి 20,21,22 తేదీలలో జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరగనున్నాయని, సినీ ప్రముఖులు, కళా ప్రముఖులు ఈనాటకోత్సవాలలో పాల్గొనే ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాభారతి గౌరవ అధ్యక్షులు తాళ్లూరి పంచాక్షరయ్య, పాకాల దుర్గాప్రసాద్, ఆర్టీసీ భద్రాచలం డిపో మేనేజర్ జంగయ్య, శ్రావణ్ కుమార్, గట్టు వెంకటాచారి, తాళ్లపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జీవో నెంబర్ 70ను తక్షణమే రద్దు చేయాలి

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 70ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం భద్రాచలం పట్టణంలో విస్తృత స్థాయిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భద్రాచలంలోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు న్యాయవాదులు విధులను బహిష్కరించి, కోర్టు ప్రాంగణం నుండి దమ్మక్క విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి, జీవో నెంబర్ 70 రద్దు చేయాలనే నినాదాలతో న్యాయవాదులు ఐక్యంగా తమ నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీకి ప్రజలు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పూసల శ్రీనివాసచారి మాట్లాడుతూ, జీవో నెంబర్ 70 కారణంగా 29 ఏజెన్సీ మండలాల ప్రజలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దూర ప్రాంతాల్లో నివసించే గిరిజన ప్రజలకు న్యాయం అందుబాటులో ఉండాలంటే మొబైల్ కోర్టును తక్షణమే ఏర్పాటు చేయాలని, ఆ కోర్టుకు తగిన శిక్షణ పొందిన అధికారిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే మొబైల్ కోర్టు సమర్థవంతంగా పనిచేయాలంటే తగిన మౌలిక సదుపాయాలు, ప్రత్యేక నిధులు, అవసరమైన సిబ్బందిని ప్రభుత్వం నియమించాలని కోరారు. ఏజెన్సీ ప్రజలకు సత్వర న్యాయం అందకుండా ఉండే పరిస్థితిని వెంటనే సరిచేయాలని, జీవో నెంబర్ 70ను రద్దు చేసే వరకు న్యాయవాదులు ఐక్యంగా ఉద్యమం కొనసాగిస్తారని స్పష్టం చేశారు.ఈ జీవో వల్ల జీవధార లాంటివి అయిన 29 ఏజెన్సీ మండలాల ప్రజల హక్కులు దెబ్బతిన్నాయని, ఇది సామాజిక న్యాయానికి విరుద్ధమని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో అసోసియేషన్ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు ఎం.వి. ప్రసాద్ రావు, కొడవలి శ్రీనివాసన్, గొ డపర్తి నాగరాజు, శ్రీమన్నారాయణ, టీ. చైతన్య, ఆవులూరి సత్యనారాయణ, మస్తాన్ బాబు, పేరాల నాగరాజు, పేరాల వెంకటేశ్వర్లు, ముత్యాల కిషోర్, అరుణశ్రీ, రమా లలిత, సాధనపల్లి సతీష్, రవి వర్మ, తరుణి,బండారు రమేష్, పి భాస్కర్,హనీల్, శారద, రేఖ,అంజలి, సౌజన్య, కొత్తపల్లి రాంబాబు, కార్తీక్, కారం రమేష్, అరవింద్, చందన,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీలకు ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా పౌష్టిక ఆహారం అందిస్తుంది

**- సర్పంచ్ మంద నాగరాజు**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని గౌతమి పురంలో అంగన్వాడీ కేంద్రం లో బుధవారం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అయిన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల చిన్న పిల్లలతో పాటు గర్భిణీలకు ప్రత్యేక పౌష్టిక ఆహారం క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్నారని గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైద్యులు సూచించిన విధంగా క్రమం తప్పకుండా టీకాలు వేయించుకోవాలని గర్భిణీ సమయంలో తీసుకునే ఆహారంతోనే పండంటి బిడ్డలు జన్మిస్తారని అన్నారు. అనంతరం సీమంతాలు జరుపుకున్న గర్భిణీలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సక్కుబాయి, అంగన్వాడి టీచర్ జీవీ రమణ, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీలో ప్రశాంతంగా పోలింగ్

- 78.3 శాతం ఓటింగ్ నమోదు
- ఓటు హక్కు వినియోగించుకున్న డిప్యూటీ సీఎం
- అధికార పార్టీ కూటమికి మొగ్గు చూపిన ఓటర్లు
- ప్రతిపక్ష పాత్ర నిర్వహించిన బిఆర్ఎస్ కూటమి
- ఉత్కంఠ రేపిన 8 వార్డులు
- పటిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసులు

మధిర ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:



మధిర మున్సిపాలిటీకి మూడో విడత జరిగిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 22 వార్డులలో 26579 మంది ఓటర్లు ఉండగా20100 (78.3 శాతం) మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తన ఓటు హక్కును మధిర పట్టణంలోని తొమ్మిదో వార్డు పరిధిలో గల ఇందిరా డైరీ పోలింగ్ బూత్ లో ఓటు వేశారు.

**- అధికార పక్షానికి మొగ్గు చూపిన ఓటర్లు**

మున్సిపాలిటీ ఎన్నికలు అధ్యంతం ఉత్కంఠతకు ఆసక్తికర చర్చకు దారి తీసిన పరిస్థితులు నెలకొన్నాయి. మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రచార బాధ్యతలతో పాటు వార్డుల వారి అభ్యర్థుల గెలుపు కు సంబంధించి స్వయంగా దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షి ంచడం జరిగింది. కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థుల గెలుపు విషయంలో అన్ని అంశాలకు ప్రాధాన్యతనిస్తూ క్షేత్రస్థాయిలో నాయకత్వానికి సూచనలు చేయడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కు మార్గం సుగమమ యిందని చెప్పవచ్చు. ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ కూటమి పార్టీలు సిపిఐ సిపిఎం తెలుగుదేశం పార్టీ (రెబల్) తో బరిలో నిలిచింది. గత పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని ప్రచారస్రాంగా చేసుకున్న కూటమి కి అధిష్టానం నుండి పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందకపోవడంతో కూటమిలో కొంత నైరస్యం నెలకొంది. అయినప్పటికీ ప్రధానంగా 2 3 4 6 8 11 13 16 17 19 20 21 వార్డుల్లో టిఆర్ఎస్ కూటమి ప్రతిపక్ష పాత్రను బలంగా నిర్వహించిందని చెప్పవచ్చు. ప్రధానంగా2 4 6 816 17 19 21 వార్డుల లో పోటీ తీవ్రంగా ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ చైర్పర్సన్ అభ్యర్థులు ఈ వార్డుల్లో ఉండడంతో ప్రజల్లో రాజకీయ పక్షాల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగింది. ఈ వార్డుల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేసిన 16 17 వార్డుల్లో కూడా ఆ పార్టీ నుండి బలమైన అభ్యర్థులు పోటీలో దిగడం తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థిగా 16 వార్డులో పోటీలో నిలిచిన మల్లాది హనుమంతరావుకు బిఆర్ఎస్ పార్టీ మద్దతు పలకడంతో సునాయసంగా గెలవలసిన స్థానంలో పోటీ తీవ్రమైంది. మున్సిపాలిటీలోనే అత్యంత ఖరీదైన వార్డుగా నిలిచింది. అలాగే సిపిఐ పార్టీ చివరి క్షణంలో టిఆర్ఎస్ కూటమిలో చేరి ఏడవ వార్డులో పోటీలో దిగడంతో మడుపల్లి లో ఉన్న ఐదు ఆరు ఏడు వార్డుల్లో కాంగ్రెస్కూటమి గెలుపు పై కొంత ప్రభావం చూపింది. సిపిఎం పోటీ చేసిన 9 15 18వ వార్డులలో నామమాత్రపు పోటీ ఇవ్వగలిగింది. భారతీయ జనతా పార్టీ 20 స్థానాల్లో, జనసేన పార్టీ ఆరు వార్డుల్లో పోటీ చేసినప్పటికీ వీరి పాత్ర అంతంతమాత్రంగానే కొనసాగింది. ప్రధాన ప్రతిపక్షం టిఆర్ఎస్ కూటమి పూర్తిస్థాయిలో బరిలో నిలిచినప్పటికీ ఓటర్లను ప్రధాన అంశాలలో ప్రభావితం చేయలేకపోవడం గమనార్హం. డిప్యూటీ సీఎం హోదాలో గడిచిన 17 ఏళ్ల కాలంలో ఎప్పుడు స్థానిక సంస్థలు మున్సిపాలిటీ ఎన్నికలపై దృష్టి పెట్టని మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల్లో ప్రత్యేకంగా మధిరలో ఉండి మున్సిపాలిటీ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష ్యంగా పావులు కదపడం, అభ్యర్థులపై భారం పడకుండా అన్ని తానే చూసుకోవడం తో అధికార కాంగ్రెస్ పార్టీకి తొలి ఆధిపత్యం లభించింది. ఉత్కంఠ దిశగా సాగిన ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ కూటమి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడం దాదాపుగా ఖరారు అయిందని చెప్పవచ్చు. ప్రతిపక్ష టిఆర్ఎస్ కూటమి 8 16 17 19 20 21 02 వార్డుల్లో నిలిచిన అభ్యర్థులు పోటాపోటీ గా తలపడడంతో ఈ వార్డులలో గెలుపు ఓటములు నిర్ణయించే స్పష్టమైన పరిస్థితుల లపై ఆసక్తి నెలకొంది.

**- పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు**

మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 22 వార్డుల్లో 44 పోలింగ్ బూతులను ఏర్పాటు చేసి ఐదు జోన్లు 9 రూట్లు గా విభజించి అధికారులు పర్యవేక్షణ నిర్వహించారు. 14 పోలింగ్ బూత్ లను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి ప్రత్యేక సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. వైరా ఏసిపి సాదుల సారంగపాణి పర్యవేక్షణలో ముగ్గురు ఏసీపీలు నలుగురు సిఐలు పదిమంది ఎస్సైలు 200 మంది సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు రాజకీయ పార్టీలు ఊపిరి పీల్చుకున్నారు. పోలింగ్ అనంతరం ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీల్ చేసిన అధికారులు వాటిని ఖాజీపురం వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ కు తరలించి భద్రపరిచారు. శుక్రవారం కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి మధుసూదన్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు తెలిపారు.

## పాల్వంచ పోలీస్ స్టేషన్లో ఉద్రిక్తత

**- మైనార్టీ మహిళను నిర్బంధించడంపై ఎమ్మెల్యే ఆగ్రహం**

**- పోలీస్ స్టేషన్ ఎదుట బయట ఇచ్చిన ఎమ్మెల్యే**

**- భారీగా మోహరించిన సిపిఐ కార్యకర్తలు**

కొత్తగూడెం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా పాల్వంచలోని పోలింగ్ కేంద్రంలో మైనార్టీ మహిళ దొంగ ఓటు వేయడానికి వచ్చిందని కారణంతో పాల్వంచ సీఐ సతీష్ ఆమెను పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి నాలుగు గంటల పాటు నిర్బంధించారు. ఈ సంఘటనపై సిపిఐ జిల్లా కార్యదర్శి సావిర్భాష పాల్వంచ సిఐని అసలు ఏ కారణంతో మైనార్టీ మహిళలను తీసుకొచ్చారని వివరణ కోరగా సదర సిఐ దురుసుగా ప్రవర్తించాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హుటాహుటిన పాల్వంచ పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు తమకు సరైన సమాధానం కావాలని మైనార్టీ మహిళలు నాలుగు గంటలపాటు నిర్బంధించడం ఏమిటని నిలదీశారు సతీష్ ను ఫోన్లో వివరణ కోరెందుకు ప్రయత్నించగా ఆయన స్పందించకపోవడంతో ఎమ్మెల్యే మరింతగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎమ్మెల్యే తో మాట్లాడారు. విషయాన్ని వివరించి సర్ది చెప్పడంతో ఎమ్మెల్యే ఆందోళన నిర్మించారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పోలీస్ స్టేషన్లో మోహరించారు.

## ఆశ్రమ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని నారాయణరావుపేట గిరిజన బాలుర వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను బుధవారం అందించారు స్థానిక సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ పాఠశాల హెచ్ఎం కుంజ శ్రీనివాసరావు చేతులమీదుగా భద్రాచలం ఐటీడీఏ నుండి సరఫరా చేసిన స్టడీ మెటీరియల్స్ జామెంట్రీకల్ బాక్స్ ప్యాడ్స్ తదితర సామగ్రిని విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కారం సర్వేశ్వరరావు కోటేశ్వరరావు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర సమయంలో భక్తులకు త్రాగునీరు సరఫరాపై పరిశీలన

దుమ్ముగూడెం. ప్రభాతవార్త :



వచ్చే గోదావరి పుష్కరాలలో భక్తులకు త్రాగునీటి సరఫరా విషయంలో చేసే ఏర్పాట్లపై మిషన్ భగీరథ అధికారులు దుమ్ముగూడెం మండలంలోని గోదావరి పరివాహక గ్రామాలైన పర్ణశాల దుమ్ముగూడెం గ్రామాలను బుధవారం సందర్శించి పరిశీలించారు 2027 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయి ఈ సందర్భంగా పుష్కరాలకు వచ్చే భక్తులకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు మిషన్ భగీరథ ఎస్ ఈ శేఖర్ రెడ్డి ఈ ఈ తిరుమలేశ్ లు పరిశీలించారు మండల పరిధిలోని పర్ణశాల వద్ద గోదావరి పుష్కర ఘాట్లను పరిశీలించారు అనంతరం దుమ్ముగూడెం వద్ద గోదావరి నది వద్ద గతంలో నిర్మించిన పుష్కర ఘాట్లను పరిశీలించి గ్రామస్థులతో



మాట్లాడారు ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న త్రాగునీటి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు అలాగే పుష్కరాల సమయంలో అధిక సంఖ్యలో భక్తులు రానున్న తరుణంలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ఇంకా ఎటువంటి నిర్మాణాలు చేపట్టాలి అని పరిశీలన చేశారు ఉన్నతాధికారుల దృష్టికి ఈ ప్రాంత పరిస్థితిని తీసుకువెళ్లి ఇంకా ఏ మేరకు త్రాగునీటి కోసం నిర్మాణాలు చేపట్టాలి అనే ఒక అంచనాలు తయారు చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఈ రవితేజ ఏ ఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# మున్సి"పోల్" ప్రశాంతం...

- ముగిసిన ఎన్నికలు
- జిల్లా వ్యాప్తంగా 73.60 శాతం పోలింగ్
- ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్
- పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
- పలు కేంద్రాల వద్ద ఉధృత వాతావరణం
- చిట్టిరామవరంలో సిపిఐ కాంగ్రెస్ మధ్య ఘర్షణ...
- పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:





మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో ప్రధాన ఘట్టమైన పోలింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటు అశ్వరావుపేట ఇల్లందు మున్సిపాలిటీలకు బుధవారం ఎన్నికలు జరిగాయి ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాక సాయంత్రం 5 గంటల వరకు క్యూలో ఉన్న వారందరితో అధికారులు ఓట్లు వేయించారు కొత్తగూడెం కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లకు గాను 21 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 64,431 మంది పురుషులు, 70,314 మంది మహిళలు, 30 మంది ఇతరులు కలిపి 1,34,775 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 48,075 మంది పురుషులు, 52,354 మంది మహిళలు, 24 మంది ఇతరులను కలిపి 1,00,453 ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్పొరేషన్ లో 74.53 శాతం పోలింగ్ నమోదయింది. అశ్వారావుపేట మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులకు గాను 35 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు 8085 మంది పురుషులు 8761 మంది మహిళలు, 4 ఇతరులు కలిపి మొత్తం 16,850 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 6177 మంది పురుషులు, 6670 మంది మహిళలు, ఇద్దరు ఇతరులు కలిపి 12,849 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపాలిటీ మొత్తం 76.26 శాతం పోలింగ్ నమోదయింది. ఇల్లందు మున్సిపాలిటీలో 24 వార్డుల గాను 52 పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు 16,222 మంది పురుషులు, 17,497 మంది మహిళలు, నలుగురు ఇతరులు కలిపి 33,723 మంది ఓటర్లు ఉండగా, వారిలో 11,152 మంది పురుషులు, 11,965 మంది మహిళలు, నలుగురు ఇతరులు కలిపి 23,121 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా మొత్తం 68.56 శాతం పోలింగ్ నమోదయింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 106 వార్డులకు గాను 288 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 88,738 మంది పురుషులు, 96,572 మంది మహిళలు, 38 మంది ఇతరులు కలిపి 1,85,348 ఓటర్లు ఉండగా పోలింగ్ సమయం ముగిసే నాటికి 65,404 మంది పురుషులు, 70,989 మంది మహిళలు, 30 మంది ఇతరులు కలిపి 1,36,423 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా జిల్లా వ్యాప్తంగా 73.60 శాతం పోలింగ్ నమోదయింది.

### - ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్‌లో జగ్గు తండ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్









మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన హక్కు ఓటు హక్కు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మన గళాన్ని వినిపించడానికి ఓటు హక్కు శక్తివంతమైన సాధనం అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

### - బందోబస్తును పర్యవేక్షించిన ఎస్పీ

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కొత్తగూడెం,ఇల్లందు, అశ్వారావుపేటలలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళని పరిశీలించి అక్కడ విధుల్లో ఉన్న అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలతో పాటు ఇల్లందులో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తును పరిశీలించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

### - పలు కేంద్రాల వద్ద ఉధృత వాతావరణం

కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ శాంతి దర్గా సజావుగా జరుగుతున్న తరుణంలో కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద గందరగోళం ఘర్షణ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ చిట్టిరామవరం పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్, సిపిఐ వర్గాల మధ్య కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణ నెలకొంది. ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పోలింగ్ కేంద్రం వద్దకు రాగా అక్కడే ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భర్త డాక్టర్ శంకర్ నాయక్ దురుసుగా ప్రవర్తించి.. నాన్ లోకల్ వారు ఇక్కడికి వచ్చి డబ్బులు పంచడం ఏంటి మీకు ఇక్కడెం అర్హత ఉందని వచ్చారు... అని దురుసుగా ప్రవర్తించాడు. కచ్చితంగా మేయర్ స్థానాన్ని తామే కైవసం చేసుకుంటామని, కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, రెచ్చగొట్టే మాటలు మాట్లాడటంతో శంకర్ నాయక్ మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకొని ఇరు వర్గాలను శాంతింప చేశారు. ఈ విషయం తెలుసుకున్న డి.ఎస్.పి ఆదినారాయణ అక్కడికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు.

### - పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించిన ఎమ్మెల్యే

కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా పాల్వంచలోని పోలింగ్ కేంద్రంలో మైనార్టీ మహిళ దొంగ ఓటు వేయడానికి వచ్చిందని కారణంతో పాల్వంచ సీఐ సతీష్ ఆమెను పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి నాలుగు గంటల పాటు నిర్బంధించారు తెలిసి, ఈ సంఘటనపై సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్వంచ సిఐని అసలు ఏ కారణంతో మైనార్టీ మహిళలను తీసుకొచ్చారని వివరణ కోరగా సదర సిఐ దురుసుగా ప్రవర్తించాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హుటాహుటిన పాల్వంచ పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.






## ఓటు వేసిన కొత్వాల...

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా పాత పాల్వంచలో 46 వ డివిజన్, బూత్ నెంబర్ 151 లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. స్థానికులతో కలిసి ప్రజాస్వామ్య బద్దంగా ఓటు వేశారు.

## ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ కుటుంబం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబ సమేతంగా 15వ డివిజన్ పోలింగ్ బూత్ నంబర్.48లో ఓటు వేశారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుమారులు కాపు జినిత్, కాపు నవనీత్ ఓటేశారు.

## కార్పొరేషన్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:



కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. 26వ డివిజన్ పరిధిలో ఓటు ఉన్న ఆయన సింగరేణి స్కూల్లో తన ఓటును వేశారు. సిపిఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఉదయం నుంచి అన్ని పోలింగ్ బూతుల సమీపంలో పార్టీ శ్రేణులకు ధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ వ్యాప్తంగా 36కు పైగా స్థానాల్లో సిపిఐ విజయం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రామవరం ఏరియాలోని పోలింగ్ బూతతుల వద్ద పోలీసులు అతి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తుండడంతో ఆయన అసహనాన్ని వ్యక్తం చేశారు. అంతేగాక ఒకానొకు దశలో సిపిఐ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య పెద్ద ఎత్తున వాగ్వాదం చోటు చేసుకోవడంతో అది తీవ్ర రూపం దాల్చకుండా అయన తనదైన శైలిలో వ్యవహరించారు.



# నాగిలిగొండలో పశు వైద్య శిబిరం...

**చింతకాని ప్రభాతవార్త ఫిబ్రవరి 11:**

మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా పశువైద్యాధికారి రూప కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతులకు పశు పోషణ గురించి అయన వివరించారు. అనంతరం పశువులకు నత్తల నివారణ కోసం ఇంజక్షన్లు వేశారు. 42 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏపూరి పద్మ, ఉప సర్పంచ్ చాట్ల శ్యామల,మండల పశు వైద్యాధికారి రాంజీ, సిబ్బంది నవీన్ కుమార్, రజిని, మాజీ ఎంపీటీసీ సభ్యులు పదిమల వెంకట నరసయ్య, గ్రామ పెద్దలు ఎస్కే



హుస్సేన్ చాట్ల రమేష్,గోపాల్ మిత్ర సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# తిమ్మినేని పాలెంలో హోరహోరిగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు...

## - పోరాడి ఓడిన రెవెన్యూ అధికారుల జట్టు...

**చింతకాని ప్రభాతవార్త ఫిబ్రవరి 11 :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బోనకల్లు, చింతకాని ముదిగొండ మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు రెండో రోజు హోరా హోరిగా సాగాయి రెండో రోజు జరిగిన జట్లలో ప్రధానంగా చింతకాని రెవెన్యూ అధికారుల జట్టు వర్సెస్ నేరడ నేతాజీ యూత్ జట్ల మధ్య హోరా హో రిగా మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది టాస్ గెలిచి తొలితో బ్యాటింగ్ చేసిన రెవెన్యూ అధికారుల జట్టు నిర్నిత ఎనిమిది ఓవర్లలో 40 పరుగులు సాధించింది వీరిలో గిర్దవర్ 1 జగదీష్ అత్యధిక పరుగులు కొట్టిన ఫలితం లేకుండా పోయింది అనంతరం 41 పరుగుల విజయ లక్ష్యంతో



బ్యాటింగ్ దిగిన నేరాడ నేతాజీ యూత్ 7. 3 ఓవర్‌లోనే 44 పరుగులు చేసి విజయ లక్ష్యాన్ని చేరుకుంది అదే కాకుండా మిగిలిన జట్ల మధ్య కూడా పోటీలు రసవత్తంగా సాగాయి ఈ పోటీలను సర్పంచ్ కొమ్ము ప్రభు ఉపసర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు పర్యవేక్షణలో నాదెండ్ల వెంకటేష్ సారథ్యంలో మ్యాచ్ రిఫరీగా అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు నాగరాజు నడిపించారు ఎక్కడ ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోటీలు నిర్వహించటం జరుగుతుందని వారు తెలిపారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పండిట్ దీనదయాళ్

## - ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

**మధిర ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**

దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు రాష్ట్ర బిజెపి కోశాధికారి దేవకి వాసుదేవరావు, మధిర ఇంచార్జి కపిలవాయి రవీందర్ నివాళులర్పించారు. బుధవారం ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా మధిరలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సందర్భంగా వారు మాట్లాడుతూపండిట్ దీనదయాళ్ ఉపాధ్యారాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో ఖిచంద్రగుప్త మోర్యఖి నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారన్నారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారన్నారు. . వికేంద్రీకృత రాజకీయ వ్యవస్థ, స్వావలంబన కల ఆర్థిక వ్యవస్థలు గ్రామాభివృద్ధికి ప్రధాన ఆధారం అని



భావించారన్నారు భారతదేశం ఒక స్వతంత్ర, స్వాలంబన దేశంగా ఉండాలని భావించేవారు . వ్యక్తివాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం వంటి పాశ్చాత్య భావనలపై భారతదేశం ఆధారపడ కూడదని పేర్కొన్నారన్నారు. స్వాతంత్ర్యానంతర పాశ్చాత్యీకరణ నుండి బయటపడటానికి భారతదేశానికి ఇది అత్యవసరం అని దీన్‌దయాల్ అభిప్రాయపడ్డారన్నారు. భారతీయ రాజకీయాలు మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలలో పాతుకుపోలేదని ఆయన అభిప్రాయపడ్డారు. దీన దయాళ్ ఉపాధ్యాయ ప్రకారం, భారతీయ ఆలోచన యొక్క పెరుగుదలకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విషయానికి వస్తే, దానిని స్వీకరించాలని ఆయన కోరుకున్నారనీ, కానీ అది భారతీయ అవసరాలకు తగినట్లుగా ఉండాలని చెప్పేవారన్నారు. ఈ కార్యక్రమంలో.కన్వీనర్ వీరవల్లి రాజేష్ గుప్తా నాయకులు దినకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

- ప్రపంచంలోనే మేటి నగరాలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ప్రణాళికలు
- 2047 కల్లా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యం
- మధిరలో ఓటు వేసిన అనంతరం మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**మధిర ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రజాస్వామ్య పండుగ లో విజ్ఞులైన తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర పట్టణంలోని తొమ్మిదవ వార్డులో తన ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రపంచీకరణ తరువాత గ్రామాలు పట్టణాలుగా రూపాంతరం చెందుతున్నాయి ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతుందని తెలిపారు. 2047 కల్లా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రాన్ని తీర్చిదిదెందుక్కుఖ్కు ప్యూర్, రేర్ కోర్ అర్బన్, ఫెరి అర్బన్, రూరల్ అగ్రికల్చర్ ఎకానమీ విభాగాలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోతున్నామని తెలిపారు. మిశ్రమలు విద్య వైద్యం మౌలిక వసతుల మేలు కలయిక ఈ ప్రణాళికలో ఉంటుందని తెలిపారు. ఎయిర్ ఇండెక్స్ సూచిక 250 దాటుతుంది ఢిల్లీ కలకత్తా వంటి నగరాల్లో నివసించడమే కష్టం అవుతుంది ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గాలి నాణ్యతను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్లలో ఆదాయం కోల్పోతున్నప్పటికీ బ్యాటరీ వివాహనాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పట్టణాల్లో మురుగునీటిని శుభ్రం చేసేందుకు పెద్ద సంఖ్యలో ఎస్టిపిలను నిర్మాణం చేస్తున్నామన్నారు. చెరువుల ను ఆక్రమణదారుల నుంచి విముక్తి కల్పించి పార్కులు, చెరువులను టూరిజం ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఉత్పత్తికి



ప్రధానమైన విద్యుత్తు సరఫరాలో రెప్పపాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నామని, పేద కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు ..200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మా ప్రభుత్వం వచ్చాక 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, గ్రామీణ ప్రాంతాల యువత పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ వెళ్లకుండా నియోజకవర్గ కేంద్రాల్లోని ఆన్లైన్లో ఉచితంగా శిక్షణ పొందేందుకు అంబేద్కర్ నాలెడ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల్లో దేశంలోని ప్రముఖ లెక్చరర్ల ద్వారా శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. స్కిల్స్ ఉంటేనే ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లభిస్తాయి అందుకే నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు నెలకొల్పామని తెలిపారు. పేద బిడ్డలకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో 200 కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో నిర్మిస్తున్నామని అన్నారు . ఇల్లు లేని పేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.




# భారత్ ఓడరేవుల ఉద్యోగ ఫలితాల్లో సత్తా చాటిన యువకిషోరం....

## - సివిల్ ఇంజనీరింగ్‌లో జాతీయస్థాయిలో 5వ ర్యాంక్...

## - పలువురు ప్రశంసల జల్లు కురిపించిన వైనం....

**చింతకాని ప్రభాతవార్త ఫిబ్రవరి 11:**



మండల పరిధలోని నాగులవంచ రైల్వే కాలనీకి చెందిన షేక్ సలీం బుధవారం వెలువడిన జాతీయ ఓడరేవులు( పోర్టల్ ) సివిల్ ఇంజనీరింగ్ ఫలితాలలో (హెచ్ ఎన్ఓ ఐపీ 525007943) 160 మార్కులకు గాను 146.25 మార్కులు సాధించి జాతీయస్థాయిలో ఐదవ ర్యాంక్ ను కైవసం చే స ు క ు న్నా డ ు. దేశవ్యాప్తంగా సివిల్ ఇంజనీరింగ్ అర్హత కలిగిన 14 పోస్టులు వెలువడిగా వీటిలో 9 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (గెజిటెడ్) పోస్టులు ఉండగా 5 అసిస్టెంట్ మేనేజర్ ( ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ) పోస్టులు ఉన్నాయి. వీటికి 2025 డిసెంబర్ 2వ తేదీన పరీక్ష నిర్వహించారు నాగులవంచ రైల్వే కాలనీలో 2002 జనవరి 2 తేదీన జన్మించిన సలీం 1 నుండి 10వ తరగతి వరకు ఖమ్మంలోనే కేంద్రీయ విద్యాలయంలో , ఇంటర్మీడియట్ న్యూ విజన్ కళాశాల లో (2020 ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించి తెలంగాణలో ఐదో ర్యాంకు సాధించారు.) ఎన్ఐటి వరంగల్ నందు 2024 లో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో బీటెక్ పూర్తి చేశారు...సివిల్ ఇంజనీరింగ్ లో ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్(ఐఈఎస్) సాధించడమే తన లక్ష్యమని సలీం తెలిపారు తండ్రి నాగుల్ మీరా ఖమ్మంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మామిళ్ళగూడెం నందు ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్నారు.కలకత్తా లోని ప్రణబ్ ముఖర్జీ పోర్ట్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (గెజిటెడ్) రేపు నియామక ఉత్తర్వు మెయిల్ ద్వారా అందనున్నాయి. జాతీయస్థాయిలో తమ గ్రామానికి చెందిన యువకుడు విజయం సాధించడం పట్ల నాగులవంచ తో పాటు రైల్వే కాలనీ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి సలీం తో పాటు అతని తండ్రి మీరా ను అభినందనల వెల్లువలు వ్యక్తమయ్యాయి.

# షైన్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించిన ఎస్ఎఫ్ఐ

**బోనకల్, ప్రభాతవార్త :** స్థానిక షైన్ హై స్కూల్ లో ఈరోజు శీ.నీ.। ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకి టాలెంట్ టెస్ట్



బుధవారంనిర్వహించరు ...ఈ టెస్ట్ వంద మార్కులకు నిర్వహించారు... ఈ సందర్భంగా కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు బోర్డ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న ఈ సమయంలో ఈ పరీక్ష విద్యార్థులకి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ పరీక్షని నిర్వహించిన శీ.నీ.। వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రారంభమైన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**- ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు**





**కొత్తగూడెం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, అశ్వరావుపేట మరియు ఇల్లందు మున్సిపాలిటీల పరిధిలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైంది. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. మహిళలు, వృద్ధులు, యువత ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొంటున్నారు ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, ర్యాంపులు, వీల్‌చైర్లు తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా కల్పించినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా కొనసాగుతోందని అన్నారు. పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుందని, అర్హులైన ప్రతి ఓటరు ఆలస్యం చేయకుండా తమ సమీప పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్..

**- తుది పోలింగ్ శాతం 73.60 శాతం నమోదు**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**కొత్తగూడెం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీలకు సంబంధించిన 2వ సాధారణ ఎన్నికల పోలింగ్ ఈ రోజు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, అశ్వరావుపేట మరియు ఇల్లందు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 106 వార్డులకు పోలింగ్ నిర్వహించబడింది.ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా కొనసాగిందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని ఆయన అన్నారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,85,348 మంది ఓటర్లలో 1,36,423 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 73.60 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. పురుష ఓటర్లలో 73.70 శాతం, మహిళా ఓటర్లలో 73.51 శాతం, ఇతర వర్గాల్లో 78.95 శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. ప్రజలు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఆనందకరమని కలెక్టర్ అన్నారు.మున్సిపాలిటీ వారీగా పరిశీలిస్తే అశ్వరావుపేట మున్సిపాలిటీలో 16,830 మంది ఓటర్లలో 12,849 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 76.28 శాతం పోలింగ్ నమోదు కాగా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1,34,775 మంది ఓటర్లలో 1,00,453 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 74.53 శాతం పోలింగ్ నమోదైంది. ఇల్లందు మున్సిపాలిటీలో 33,723 మంది ఓటర్లలో 23,121 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 68.56 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిందని, పోలింగ్ ముగిసే సమయానికి కేంద్రాల వద్ద క్యూలో ఉన్న ప్రతి ఓటరికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించినట్లు పేర్కొన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికార యంత్రాంగం, పోలీస్ సిబ్బంది, ప్రజలందరికీ జిల్లా ఎన్నికల అధికారి కృతజ్ఞతలు తెలిపారు.









# 36కి పైగా డివిజన్లలో ఎర్రజెండా రెపరెపలు ఖాయం: కూనంనేని ధీమా

**- కొత్తగూడెం కార్పొరేషన్ పై ఎగిరేది కంకికొడవలే!**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజా పక్షాన పోరాడుతున్న సిపిఐ అభ్యర్థుల విజయం ఖాయమని, 36కు పైగా డివిజన్లలో ఎర్రజెండా రెపరెపలాడబోతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన ఎన్నికల సరళిని ఆయన 60 డివిజన్ల వ్యాప్తంగా పర్యటించి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటర్లు ఎంతో చైతన్యవంతంగా పాల్గొన్నారని, సిపిఐ ఎన్నికల గుర్తు కంకికొడవలికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల ఉత్సాహం చూస్తుంటే సిపిఐ అభ్యర్థుల మెజారిటీ స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అధికార పక్షానికి బుద్ధి చెప్పిన ఓటరు : ఎన్నికల సమయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొందరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, ఓటర్లను ప్రభావితం చేయాలని చూశారని కూనంనేని విమర్శించారు. అక్కడక్కడ పోలీసుల తీరు వల్ల చిన్నపాటి అసంతృప్తికర సంఘటనలు ఎదురైనప్పటికీ, ప్రజలు శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. అధికార పక్ష ప్రలోభాలను కాదని, ప్రజా సమస్యలపై నిలబడే సిపిఐకే ఓటర్లు పట్టం కట్టారని ఆయన విశ్లేషించారు.

**యంత్రాంగానికి అభినందనలు :** ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా సాగేలా కృషి చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు ఎస్పీ రోహిత్ రాజు గారికి కూనంనేని అభినందనలు తెలిపారు. రెండు రోజుల్లో జరగబోయే ఓట్ల లెక్కింపులో ప్రజల తీర్పు స్పష్టంగా వెల్లడవుతుందని, కొత్తగూడెం అభివృద్ధిలో సిపిఐ కీలక పాత్ర పోషించబోతోందని ఆయన స్పష్టం చేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# నేటి రాజకీయ సమ్మెలకు బిఎంఎస్ దూరం: మాధవ నాయక్



**కొత్తగూడెం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** గత 15 సంవత్సరాలుగా ప్రతి ఏడాది ఒకరోజు దేశవ్యాప్తంగా రాజకీయ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న సమ్మెల ద్వారా కార్మికులకు ఏం సాధించారో, ఎక్కడ సాధించారో, ఎవరి ప్రయోజనాల కోసం ఈ సమ్మెలు జరుగుతున్నాయో కార్మికులకు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందని, భారతీయ మజ్దూర్ సంఘ్ ఈ రాజకీయ సమ్మెలకు మద్దతు ఇవ్వడం లేదని, నేడు జరిగే రాజకీయ సమ్మెలకు బిఎంఎస్ దూరంగా ఉంటుందని కార్యదర్శి, అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ మాధవ్ నాయక్ తెలిపారు. సింగరేణి సంస్థ గత 12 సంవత్సరాలుగా రాజకీయ నాయకులకు "ఏటీఎం కేంద్రం"గా మారిపోయి, తెలంగాణ ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్కో, జన్కో వద్ద సుమారు రూ.50 కోట్ల బకాయిలు ఉండటంతో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. సింగరేణి పరిరక్షణ కోసం లేదా ఈ బకాయిల వసూలు కోసం ఏనాడైనా ఈ రాజకీయ కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయా? కార్మిక రంగం సంక్షోభంలో ఉందని చెప్పి, కార్మికులను ముందుపెట్టి స్వలాభాలు, రాజకీయ అవసరాల కోసం ఈ సమ్మెలు నిర్వహిస్తున్నారు. సంవత్సరానికి ఒకరోజు చేసే సమ్మెల వల్ల కార్మికులకు ఎలాంటి లాభం చేకూరలేదు. నిజంగా కార్మిక సంక్షేమమే లక్ష్యమైతే, తమ జెండాలు, రాజకీయ అజెండాలను పక్కన పెట్టి కార్మికుల హక్కుల కోసం కలిసి పోరాడేందుకు సిద్ధమా? అని భారతీయ మజ్దూర్ సంఘ్ ప్రశ్నిస్తోంది. వీరి పోరాటమంతా రాజకీయంగా బీజేపీ ను లక్ష్యంగా చేసుకున్నదే తప్ప, కార్మికుల సమస్యల పరిష్కారం కాదని స్పష్టమవుతోంది.

**- కనీస వేతనాల పెంపు...**

కేంద్ర ప్రభుత్వం 2014లోనే కనీస వేతనాలను పెంచింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు వీడీఏ తో కలిపి కనీస వేతనం రూ.21,000 గా ఉందని, కానీ రాష్ట్ర పరిధిలోని పరిశ్రమల్లో కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం రూ.12,300 మాత్రమే చెల్లిస్తున్నారు. ఈ వ్యత్యాసంపై గత 15 సంవత్సరాలుగా బీఎంఎస్ రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం పోరాటం చేస్తోంది. కానీ ఇతర కార్మిక సంఘాలు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా వాటికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కనీస వేతనం రూ.21,000 గా నిర్ణయించినప్పటికీ, దానికే వ్యతిరేకంగా సమ్మె చేయడం ఏ మేరకు సమంజసం?దేశవ్యాప్తంగా వారానికి పని గంటలు 48 గంటలే. దీనికంటే ఎక్కువ పని చేస్తే ఓటీ లేదా కంపెన్సటోరీ అఫ్ ఇవ్వడం చట్టబద్ధమే. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విధానం ప్రకారం రోజుకు 12 గంటలు పనిచేస్తే, వారానికి 4 రోజులు మాత్రమే పని చేయాలి అయినప్పటికీ మొత్తం పని గంటలు 48 గంటలకే పరిమితం. మిగతా 3 రోజులు సెలవులు ఉండటం వల్ల కార్మికులకు సమయం, ఆదాయం, కుటుంబంతో గడిపే అవకాశం పెరుగుతుంది..ఇది ఎక్కడా బలవంతం కాదు. పరిశ్రమల యాజమాన్యాల నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఈ వాస్తవాన్ని వక్రీకరించి "పని గంటలు పెరుగుతున్నాయి" అని ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.దేశంలో అమలులో ఉన్న అనేక కార్మిక చట్టాలు బ్రిటిష్ పాలన కాలానికి చెందినవే. ఇవి కార్మికులకు సముచిత న్యాయం అందించలేకపోతున్నాయి. గత రెండు దశాబ్దాలుగా అన్ని కార్మిక సంఘాలు ఈ చట్టాల్లో మార్పులు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో సంఘటిత, అసంఘటిత రంగాల్లో సుమారు 50 కోట్ల మంది కార్మికులు పనిచేస్తున్నప్పటికీ, ప్రస్తుత చట్టాలు కేవలం 7 కోట్ల మందికే ప్రయోజనం చేకూర్చుతున్నాయి. ఇతర కార్మిక సంఘాలు లేబర్ కోడ్స్‌లోని వాస్తవాలను కార్మికులకు వివరించకుండా, అపోహలు సృష్టించి రాజకీయ ప్రయోజనాల కోసం దేశవ్యాప్త సమ్మెలు నిర్వహిస్తున్నాయి. అందుకే తాము సమ్మెకు దూరమని చెప్పారు.

# వీధి కురగాయల వ్యాపారుల ప్రాంగణానికి నూతన శోభ

**- 92 లక్షల నగరపాలక సంస్థ నిధులతో పునర్నిర్మాణం**

**- పాత బస్టాండ్ ఏరియాకు కొత్త కళ**

ఖమ్మం గాంధీచౌక్ ఫిబ్రవరి **11** ప్రభాతవార్త:



92 లక్షల ఖమ్మం నగరపాలక సంస్థ నిధుల తోటి ఖమ్మం పాత బస్టాండ్ ఏరియాలో గల వీధి కూరగాయల వ్యాపారుల సముదాయానికి పునః ప్రారంభోత్సవం జరిగింది. దీనివలన కూరగాయలు పండించే రైతులకు, వీధి కూరగాయల వ్యాపారులకు, అలాగే కూరగాయల వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉంటుందని నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వీధి వ్యాపారల ప్రాంగణాన్ని పునర్మించటం వల్ల ఎండాకాలంలో, వర్షాకాలంలో రైతులకి, కొనుగోలుదారులకి ఎలాంటి ఇబ్బంది పడకుండా




నగరపాలక సంస్థ ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయం. ఈ ప్రాంగణాన్ని పటిష్టమైన పిల్లర్లు తోటి, టైల్స్ తో అమర్చడం వలన కూరగాయల మార్కెట్ నూతన శోభను సంతరించుకుంది. అందరికీ మరుగుదొడ్లు, రక్షణగా చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, ఆధునిక లైట్ల తోటి మార్కెట్ వెలిగిపోతుంది. ఈ సదుపాయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినందుకు రైతులు, వ్యాపారస్తులు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నారు.గత సంవత్సరం డిసెంబరు లో నిర్వహించిన డ్రాలో 250 మంది కూరగాయల వ్యాపారుల దుకాణాలను కేటాయించి వ్యాపారం చేసుకునే అవకాశం మార్కెటింగ్ శాఖ ఏర్పాటు చేసింది. ఈ ప్రాంతంలో ఆధునిక లైటింగ్ తో మార్కెట్ వెలిగిపోతూ, పాత బస్టాండ్ ప్రాంతానికి సరికొత్త కల సంతరించుకున్నదని రైతులు, ఇటు వ్యాపారస్తులు, వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ గోపి బాధ్యతలు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగానికి చెందిన డాక్టర్ టి గోపి బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన ప్రిన్సిపల్ రవికుమార్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కి బదిలీ కాగా ఆయన స్థానంలో గోపిని నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తోటి



అధ్యాపకులు, సిబ్బంది సహకారంతో తనవంతు కృషిచేస్తానన్నారు. సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ యూనివర్సిటీకి దీటుగా ఫలితాలు సాధించాలని అధ్యాపకులకు సూచించారు. తనను ప్రిన్సిపాల్ గా ఎంపిక చేసిన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె ప్రతాపరెడ్డి రిజిస్టర్ ప్రొఫెసర్ వి రామచంద్రం కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి కూలీలకు పనిముట్లు పంపిణీ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:**

మండల పరిధిలోని అనంతారం, నల్లబండబోడు, సాయిరాం తండా గ్రామపంచాయతీల్లో ఆయా గ్రామాల పరిధిలో పనిచేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పనిచేసేందుకు అవసరమైన పనిముట్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. కూలీలకు ప్రధానంగా అవసరమైన ప్రభుత్వం సరఫరా చేసిన పలుగు, పారలు, ప్లాస్టిక్ తట్టలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో అనంతారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్సా రమేష్, ఉప సర్పంచ్ కుంజా రవికుమార్, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి, సాయిరాంతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోతు సుమలత, నల్లబండబోడు గ్రామ పంచాయతీ సర్పంచ్



గడిగ సింధు, ఉప సర్పంచ్ కల్తి ప్రసాద్, ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి గోడపత్రికను ఆవిష్కరించిన ఆలయ అర్చకులు

**- విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి**

**- శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న పల్లెలబావి వీరభద్ర స్వామి ఆలయం**

**చంద్రుగొండ ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ





మండలం బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న కనకాద్రి గుట్టల్లో కొలువై ఉన్న శ్రీ పల్లెలబావి వీరభద్ర స్వామి దేవాలయంలో జరగబోయే మహాశివరాత్రి వేడుకలకు సంబంధించిన గోడ పత్రికలను బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు సీనియర్ పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 15వ తేదీన జరగబోయే మహాశివరాత్రి వేడుకలు, అలాగే రాత్రి జరగబోయే శివపార్వతుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం



జరుగుతుందన్నారు. ఇప్పటికే ఆలయంలో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. శివరాత్రి రోజు కార్యక్రమాలు 15వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు ఆలయంలో మంగళ తోరణాలు, కట్టుట ఉదయం 9 గంటల నుంచి స్వామి వారికి అభిషేకాలు, రాత్రి 9 గంటల నుంచి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహించబడుతుందని తెలిపారు. అలాగే ఉదయం 10 గంటల నుంచి నిరంతరాయంగా వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాశివరాత్రి వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విప్పర్ల వేణు శర్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సారేపల్లి శేఖర్, ఆలయ కమిటీ నిర్వాహకులు కిరణ్ రెడ్డి, హోటల్ నాగ, వార్డు సభ్యులు బుంగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




# అనాధ శవానికి అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి11(ప్రభాతవార్త):**



అనాధ శవానికి అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకు అన్నం శ్రీనివాసరావు అంత్యక్రియలు నిర్వహించారు. వివరాలలోకి వెళితే ఖమ్మం రూరల్ పోలీస్ పరిధిలోని ముత్తగూడెం గ్రామ డబల్ బెడ్ రూమ్ దగ్గర సాగర్ కాలంలో ఈ నెల 7వ తారీకు రోజున గుర్తుతెలియని వృద్ధ మహిళ శవం సాగర్ కాలవలో లభ్యం కాగా ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురిలో పోలీసులు భద్రపరిచారు. ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాథ శవంగా భావించిన ఖమ్మం రూరల్ పోలీస్ మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అంత్యక్రియలు చేయూట కొరకు అన్నం ఫౌండేషన్ కి లిఖితపూర్వకంగా అనుమతించగా పోలీసులు, వైద్య సిబ్బంది సమక్షంలో అన్నం ఫౌండేషన్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని నగరంలోని బల్లేపల్లి వైకుంఠ ధామానికి మృతదేహాన్ని తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ ట్రోఫీని కైవాసం చేసుకున్న రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో ట్రోఫీని కైవాసం చేసుకున్న స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు.దుబాయ్‌లో జరిగే ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీకి అర్హత సాధించటం విశేషం.
ఖమ్మం స్థానిక శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు ఆసియా ఇంటర్నేషనల్ డబ్ల్యూ ఎఫ్ ఎస్ కే ఓపెన్ కరాటే చాంపియన్ షిప్2026 పోటీలలో అండర్14 కుమితే బాలుర విభాగంలో ఎస్.కె.అద్నాన్ బంగారు పతకం , కటా విభాగంలో సిల్వర్ పతకాలు సాధించారు. అండర్12 కుమితే బాలికల విభాగంలో రెడ్డిబోయిన సోనాక్షి సిల్వర్ పతాకాన్ని , కటా విభాగంలో బ్రాంజ్ పతకం సాధించారు. ఏప్రిల్ 26న దుబాయ్‌లో జరగబోయే ఇంటర్నేషల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీకి అర్హత సాధించారు. స్కూల్‌లో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కె.శ్రీధర్‌రావు కృష్ణవేణి విజయం సాధించిన విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.వి.ఆర్.మురళీమోహన్, కోచ్ ఎస్.కె.ఖాసీమ్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.



# లక్ష్య సాధనలో సహకరించండి

**- సింగరేణిలో ఒక్క రోజు సమ్మెకు దూరంగా ఉండండి**

**- మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:**
ఈ నెల 12వ తేదీన జాతీయ సంఘాలు తలపెట్టిన ఒక్క రోజు టోకెన్ సమ్మెకు సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు దూరంగా ఉండాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ బుధవారం ఓ ప్రకటనలో కోరారు. 202526 ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో ఉత్పత్తి లక్ష్యాలు సాదించే దిశగా సింగరేణి ఏలుతున్న ఈ తరుణంలో సమ్మెల వలన ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతుందన్నారు. పైగా సమ్మె డిమాండ్లు సింగరేణి సంస్థ పరిధిలోనివి కావఅని, సింగరేణి సంస్థ పరిష్కరించే సమస్యలు కావని, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలైతే చర్చల ద్వారా సంస్కరించుకొనే అవకాశం ఉండేదన్నారు. అవి కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పరిష్కరించే సమస్యలుఅని అన్నారు. కావున విజ్ఞులైన సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ వాస్తవాన్ని గ్రహించి సమ్మెకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. అలాగే 202526 వార్షిక లక్ష్య సాధనకు దాదాపుగా 49 రోజుల సమయం మాత్రమే ఉందన్నారు. ఇప్పటికి ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగిలపు కొంత వెనుకబడి ఉన్నామని అన్నారు. ఉత్పత్తి లక్ష్యాలు సాధన కుంటూ పడకుండా వీటీపిఎస్ కు, హెవీ వాటర్ ప్లాంట్, ఆనేక పరిశ్రమలకు మను సరఫరా చేస్తున్న బొగ్గు రవాణాలో ఆటంకం కలుగకుండా ఉండాలంటే పైగా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి సమ్మె లకు దూరంగా ఉండాలని అన్నారు. ఒక రోజు సమ్మె వల్ల అనేక నష్టాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా కంపెనీకి కలిగే ఉత్పత్తి నష్టం సుమారు రూ.77 కోట్లు అని,కార్మికులు కోల్పోయే వేతనాలు సుమారు రూ.12 కోట్లు అని, 2024 25 ఆర్థిక సంవత్సరంలో 63.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తద్వారా లాబాల బోనస్, పిఎల్ఆర్ బోనస్ ఉద్యోగులకు చెల్లించడం జరిగిందన్నారు.వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు.ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మనల 45 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాము, మిగిలిన 23 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్య సాధనకై ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రెండు నెలలు ప్రతి రోజు శ్రమింకాల్సి ఉంటుందన్నారు. మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైను 114.50 లక్షల టన్నులు సాధించుటకు సమ్మె చేయుట వలన ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నదని తెలిపారు. మణుగూరు ఏరియాలో ఇప్పటికి బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాదశాలు 6:97 లక్షల టన్నులు వెనుకబడి ఉన్నామని కావున సింగరేణి ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు ఈ నెల 12వ తేదీన జాతీయ సంఘాలు తలపెట్టిన ఒక్క రోజు లోకిన సమ్మెలో పాల్గొనకుండా యధావిధిగా తమ విధులకు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.




## గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూ విరాళం

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 11 :**



అమ్మగారి పల్లి గ్రామ పంచాయితిలో బుధవారం గ్రామ సర్పంచ్ ఇర్ప కవిత అధ్యక్షతన నిర్వహించినటువంటి పాలకవర్గ సమావేశంలో ఏలూరి శ్రీనివాసరావు నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మూడు గుంటల స్థలాన్ని విరాళంగా గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇర్పా కవిత భూమిని విరాళంగా అందచేసిన ఏలూరి శ్రీనివాసరావు కు గ్రామ ప్రజల తరుపున, పంచాయతీ పాలకవర్గం తరుపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం సభనుద్దేశించి ప్రసంగిస్తూ మన గ్రామం మనమే అభివృద్ధి చేసుకోవాలని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుకునే విధంగా పాలకవర్గానికి ప్రజలు సహకరించాలని కోరారు. తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జామ ఖాదర్,గ్రామ పెద్దలు నేలపట్ల కోటిరామిరెడ్డి, మాజీ సర్పంచ్ పాయం భద్రయ్య ,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ గాదె వెంకటరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నేలపట్ల సుధాకర్ రెడ్డి, జామ శ్రీను, ఎస్కే అబ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## మిట్టగూడెంలో గ్రామసభ

**- అయిదేళ్లలో అన్ని సమస్యలు పరిష్కరిస్తా**

**- సర్పంచ్ జిమ్మ ఝాన్సీ**




**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 11:**
మిట్టగూడెం గ్రామంలో ఉన్న అన్ని సమస్యలని ఐదేళ్లలో పూర్తి చేస్తానని సర్పంచ్ జిమ్మ ఝాన్సీ గ్రామ పంచాయతీ ప్రజలకు హామీ ఇచ్చారు.మిట్టగూడెం గ్రామంలో సర్పంచ్ జిమ్మ ఝాన్సీ అధ్యక్షతనలో గ్రామసభ నిర్వహించగా ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతిలో ఉన్నటువంటి పలు సమస్యలపై సర్పంచ్ జిమ్మ ఝాన్సీ మాట్లాడుతూ గత ప్రభుత్వ పరిపాలనలో చేయని అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రానున్న ఐదేళ్లలో సీసీ రోడ్ల సమస్యలు, డ్రైనేజ్ కాలువలు సమస్య విద్యుత్ స్తంభాల సమస్య, వీధి దీపాల సమస్యలను, పారిశుద్ధ్య పనులు మరియు ఇతర సమస్యలన్నిటిని ఐదేళ్ల పరిపాలనలో పూర్తి చేస్తానని సర్పంచ్ జిమ్మ ఝాన్సీ హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఉదయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ ,ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు,ఫీల్డ్ అసిస్టెంట్,ఏఎన్ఎం, గ్రామ పెద్దలు,వార్డు నెంబర్లు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్, యువకులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న దేశ వ్యాప్త బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు

**- మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్**



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:**
ఈ నెల 12 వ తేదీన దేశ వ్యాప్తంగా జరుగు బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు లు తెలిపారు. మణుగూరు పట్టణంలోని బుధవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మారుస్తూ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను 4 చట్టాలు బార్కోడులుగా మార్చిందని దీని వలన కార్మికులకు భద్రత కరువవుతుందని అన్నారు.కార్మికుల హక్కులు కాలరాస్తున్న ఈ చట్టాలను వెంటనే రద్దు చేయాలని దేశ వ్యాప్తంగా ఈ నెల 12 న కార్మిక సంఘాల బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని,రేపు జరుగు బందులో కార్మికులు పార్టీ ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ఈ నెల 12న ఉదయం 9.30 గంటలకు మణుగూరు తహసీల్దారు కార్యాలయంకు చేరుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలోఏఐటీయూసీమణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల బిక్షం, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, బోశెట్టి సంపత్ లు పాల్గొన్నారు.

## ఈ నెల 12న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**- మణుగూరు ఏరియా జేఏసీ నాయకులు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:**
సింగరేణి పరిరక్షణ,కార్మిక హక్కులను కాపాడుకోవడమే లక్ష్యంగా నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఈనెల 12వ తేదీన నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో పర్మినెంట్ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులతో సహా అందరూ సమ్మెలో పాల్గొనాలని నూటికి నూరు శాతం సమ్మె విజయవంతం చేయాలని మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కార్మికులను కోరారు. మణుగూరు ఏరియా బుధవారం వారు పీకే ఓసి, పీకే ఓసి 4, ఏరియా వర్క్ షాప్, వివిధ డిపార్ట్మెంట్ లలో జేఏసీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లేబర్ కోడ్ లను కేంద్రంలోని సంస్థ పరిరక్షణ కార్మిక హక్కులు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి చేస్తున్న ఈ సమ్మెను అధికారులు కూడా బలపరచాలని సమ్మెను విచ్చనం చేసే ప్రయత్నాలు చేయవద్దని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వై రాంగోపాల్, మేకల ఈశ్వర్,ఐ ఎన్ టి యు సి నాయకులు వి కృష్ణంరాజు, షేక్ అబ్దుల్ రవూఫ్, సిఐటియు నాయకులు బ్రహ్మచారి, వి వెంకటరత్నం,టీబీజీకేఎస్ నాయకులు నాగేల్లి వెంకట్, షేక్ మస్తాన్, ఐఎఫ్ టి యు నాయకులు ఏ చంద్రం, జడ సీతారామయ్య, జేఏసీ నాయకులు సాయినాథ చారి, ఇంతియాజ్ పాషా, సుమన్, గొప్ప సుధాకర్, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, పెద్ద ఎత్తున కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణం పూర్తయ్యేది...ఇంకెన్నడో...?

- నిర్మాణ దశలో అసంపూర్తిగా నిలిచిన గ్రామపంచాయతీ కార్యాలయం
- స్థానిక అంగన్వాడీ కేంద్రంలోనే గ్రామపాల గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల సేవలకు ఆటంకం

**అన్నపురెడ్డిపల్లి,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:**
తెలంగాణలోని గ్రామీణా ప్రాంతాలాభివృద్ధి.పాలన నిర్వహణలకు స్థానిక కేంద్రలుగా గ్రామపంచాయతీ కార్యాలయాలు పల్లెల్లో నెలవైఉంటాయని. పాఠకులకులందరికీ విదితమే. అటువంటి గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది.అన్నపురెడ్డిపల్లి మండలంలోని తొట్టిపంపు గ్రామపంచాయతీకి ప్రభుత్వం గ్రామకార్యాలయంను మంజూరు చేసింది. నిర్మాణ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో పాలకవర్గం సమావేశాలుకు.గ్రామసభలు నిర్వహణకు తీవ్ర అసౌకర్యంగా ఉందని గ్రామస్తులు వెల్లడించారు.నూతన పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులను కాంట్రాక్టర్ చకచక ప్రారంభించినప్పటికీ... ఆఖరి దశకు చేరుకునేసరికి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో లేక అధికారుల పర్యవేక్షణ జాప్యంమో గాని ప్రారంభోత్సవానికి నోచుకోలేక...ఆమడ దూరంలో నిలిచిపోయింది. గ్రామపంచాయతీ కార్యాలయం పూర్తయ్యేది ఇంకెన్నడో... అని. పలువురు గ్రామస్థులు నోటా ప్రశ్నార్థకంగా ఉంది.



గ్రామపంచాయతీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు స్థానిక అంగన్వాడీ కేంద్రంలోనే గ్రామపాలన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. గ్రామ ప్రజలు సౌకర్యార్థం ప్రత్యేక కార్యాలయం లేకపోవడంతో అంగన్వాడీలో బాలింతలు గర్భిణీలకు అందించే పోషకాహార కార్యక్రమాలు, పిల్లల ప్రీస్కూల్ విద్యకు ఇబ్బందులు పడుతున్నారు.ప్రస్తుతం అంగన్వాడీ భవనంకు మరమ్మత్తుపనులు చేపట్టడంతో పరిస్థితి మరింత దీనసీయంగా ఉందని గ్రామస్తులు వాపోయారు.ఉన్నతాధికారులు స్పందించి.గ్రామపంచాయితీ కార్యాలయంను పూర్తి చేయించాలని కోరుతున్నారు.

# ఇల్లందు మున్సిపల్ పోలింగ్ ప్రశాంతం!

- పోలింగ్ శాతం 68.56
- మహిళా ఓటర్లదే పైచేయి
- వ్యూహాత్మక బందోబస్తుతో ముగిసిన ఎన్నికలు..
- క్షేత్రస్థాయిలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పర్యవేక్షణ

ఇల్లందు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:







ఇల్లందు మున్సిపల్ ఎన్నికల నగారా ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడా చిన్నపాటి ఘర్షణ కూడా తలెత్తకుండా పోలీసులు, ఎన్నికల అధికారులు సమన్వయంతో ఎన్నికలను విజయవంతం చేశారు. పట్టణంలోని 24 వార్డుల్లో బుధవారం ఉదయం నుంచే ఓటర్లు తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేశారు.

**- ఓటింగ్ సరళి ఇలా..**

ఈ ఎన్నికల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అత్యధికంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం విశేషం. మొత్తం ఓటర్లు: 33,723 ఓటు వేసిన వారు: 23,121 పోలింగ్ శాతం: 68.56 మహిళలు: 11,965 పురుషులు: 11,152 ఇతరులు: 04జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతను సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు:పోలింగ్ కేంద్రాల వద్ద జనాలు గుమిగూడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్లను మద్యం, నగదుతో ప్రలోభ పెట్టాలని చూస్తే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. డీఎస్పీ వెంకన్న బాబు నేతృత్వంలో 200 మంది పోలీసులతో నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. 52 కేంద్రాలు: 24 వార్డుల పరిధిలో ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాల్లోనూ ప్రక్రియ వేగంగా సాగింది. 260 మంది సిబ్బంది పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.ఓటర్లు రావడం, ఓటు వేసి వెంటనే వెళ్లడంతో ఎక్కడా రద్దీ కనిపించకుండా పకడ్బందీగా నిర్వహించారు.ఇల్లందు డీఎస్పీ యు. వెంకన్న బాబు పర్యవేక్షణలో ఇల్లందు, టేకులపల్లి సీఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు, భారీ పోలీస్ బలగాలతో పట్టణం అంతా కట్టుదిట్టమైన భద్రతా వలయంలో ఉంది. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో అటు అధికారులు, ఇటు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు టిపిటిఎఫ్ మద్దతు

ఆళ్లపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

కార్మిక సంఘాలు చేస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన మద్దతు తెలుపుతున్నామని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిలాల్ జోగా రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన పనికిరాని నాలుగు లేబర్ కోడ్ల చట్టాలను తీసుకువచ్చి కార్మికులకు అనేక ఇబ్బందులు ఆటంకాలకు వారు హక్కులకు భంగం కలిగించడం వలన తీవ్ర ఇబ్బందులవుతున్నారని తక్షణమే ఆ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికులకు మద్దతుగా నేడు జరగబోయే సార్వత్రికసమ్మెకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) వారి పక్షాన మద్దతుగా ఉంటామని వారన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధ్యాంచాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ వివిధ రంగాలలోని కొనసాగుతున్న ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి శాశ్వత ప్రతిపాదికన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్యోగులకు కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని వారికి ఉద్యోగ భద్రత కూడా కల్పించాలని విద్య వైద్య రంగాలలో ప్రవేటికరణను కార్పోరేట్ విధానాన్ని నిరోధించాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులను కోరుతున్నామని వారన్నారు.

# ఘనంగా ప్రారంభమైన పెద్దమ్మ తల్లి జాత..

- జాతరకు ముస్తాబైన పెద్దమ్మతల్లి ఆలయం..
- అధిక సంఖ్యలో పాల్గొననున్న భక్తులు

టేకులపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :





టేకులపల్లి మండలం బద్దు తండ గ్రామపంచాయతీ పరిధిలోని సీతారామ గుట్ట పైన వెలసిన పెద్దమ్మ తల్లి జాతర కు ముస్తాబు అయింది ఆలయ పూజారి భూక్య సీతారాం మాట్లాడుతూ 11 తారీకు నుండి 15 తారీకు వరకు జరిగే జాతరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కొలిసిన వారికి కొంగుబంగారం ఇచ్చే తల్లికి దర్శించుకోవాలని తమ మొక్కలను తీర్చుకోవాలని గత 40 సంవత్సరాలు నుండి వారి తండ్రి భూక్య స్వామి జాతర తేదీని నిర్ణయించే రోజు నుండి ఒక్క పొద్దు నుండి తల్లికి పూజలు చేస్తారని జాతర రోజున బద్దూ తండా గ్రామం నుండి ఎడ్ల బండి పై పెద్దమ్మ తల్లిని ఊరేగింపు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని గత 40 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ వస్తున్నారని ఈ సంవత్సరం కూడా జాతర అదేవిధంగా నిర్వహించి తల్లి ఆశీర్వాదాలు పొందగలరని తెలిపారు.

# ఇరవెండి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన సర్పంచ్ ఉప సర్పంచ్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ఇరవెండి ప్రాథమికొన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ సర్పంచ్ బాబురావు, ఉప సర్పంచ్ మహంకాళి రామారావులు బుధవారం పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తరగతి గదుల పరిస్థితి, హాజరు రిజిస్టర్లు, పరిశుభ్రత వంటి అంశాలను వారు సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన సర్పంచ్, భోజనం నాణ్యతపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, భోజనం శుభ్రంగా, సమయానికి వడ్డించాలని ఉపాధ్యాయులకు, వంట సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి నిరక్ష ్యం ఉండకూడదని హెచ్చరించారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం, విద్య రెండూ సమానంగా ముఖ్యమైనవి. పాఠశాలలో భోజనం నాణ్యతపై ఎటువంటి రాజీ పడకూడదు అని అన్నారు. అవసరమైతే మెనూ అమలు పై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ స్పందన, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులుపాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇల్లందులో మున్సిపల్ ఎన్నికల సందడి

- ఓటు హక్కును వినియోగించుకున్న పలువురు

ఇల్లందు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:





ఇల్లందు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగింది, బుధవారం జరుగుతున్న ఈ ఎన్నికల్లో పట్టణంలోని పలువురు రాజకీయ నాయకులు అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకుని పౌరులకు ఆదర్శంగా నిలిచారు.పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటును నమోదు చేసుకున్న వారిలో దండు సారయ్య 13వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎస్.కే. జానీ మాజీ టీపీసీసీ సభ్యులు, దిండిగల రాజేందర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ వీరితో పాటు 24 వార్డులకు సంబంధించి పోటీలో ఉన్న వివిధ పార్టీల కౌన్సిలర్లు అభ్యర్థులు ఉదయాన్నే తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేశారు.



# ఉపాధి హామీ కూలీలకు పలుగు పారా పంపిణీ

టేకులపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని టేకులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం కింద కూలీలకు టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్ పలుగు పారా బొచ్చెలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి, ఉప సర్పంచ్ వసంత, వార్డు మెంబర్లు బీజ, సుజాత, రామకృష్ణ, కిరణ్, గణేష్, ఉష, కోటేశ్వరావు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

టేకులపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :

టేకులపల్లి మండలం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ నూతన సబ్ స్టేషన్ సంబంధించిన అత్యవసర 33 కెవి లైన్ సంబంధించిన మరమ్మత్తులు కారణంగా కోయగూడెం సబ్ స్టేషన్ పరిధిలోని గల గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును విద్యుత్ సరఫరా ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు అంతరాయం వినియోగదారులు రైతులు గమనించి సహకరించగలరని విద్యుత్ శాఖ అధికారులు ఉప ప్రకటనలు తెలిపారు.

# అశ్వారావుపేటలో ముగిసిన మున్సిపల్ ఎన్నిక పోలింగ్

**పోలింగ్ శాతం 76.26 నమోదు**

**మొత్తం 22 వార్డులకు 35 పోలింగ్ కేంద్రాలు**

**15వ వార్డులో అత్యధికంగా 86.34శాతస్తం**

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికలు బుధవారం ఉదయం 7 గంటలకు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు విజయవంతంగా ముగిశాయి. మొత్తం 22 వార్డులకు గాను జరిగిన ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా సాగిందని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని అధికారులు తెలిపారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలోని 22 వార్డులకు గాను మొత్తం 16,846 మంది ఓటర్లు ఉండగా, అందులో 8085 మంది పురుషులు, 8761 మంది మహిళా ఓటర్లు, ఇతరులు నలుగురు ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఉదయం నుంచే ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చారు. ఎన్నికల అధికారులు ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతాన్ని ప్రకటించారు. ఉదయం 9 గంటలకు 3520 ఓట్లు పోల్ కాగా 20.89శాతం నమోదైంది. అదే విధంగా ఉదయం 11 గంటలకు 7,613 ఓట్లు పోలై 45.18 శాతం, మధ్యాహ్నం 1 గంటకు 10,432 ఓట్లు పోలై 61.91 శాతం నమోదైంది. మధ్యాహ్నం 3 గంటలకు 11,923 ఓట్లు పోలై 70.76 శాతం నమోదైంది. సాయంత్రం 5 గంటలకు మొత్తం 12,849 ఓట్లు పోలై 76.26 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. 15వ వార్డులో అత్యధికంగా 86.34శాతం నమోదు కాగా అంత్యల్పంగా 62.98 శాతం 12వ వార్డులో నమోదు కాబడింది. ఒకటి రెండు చెదురు మదురు సంఘటనలు జరిగినా పరిస్థితిని పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకొచ్చారు. వృద్ధులు, దివ్యాంగులకు ఎన్నికల సిబ్బంది ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. వీల్‌చైర్ల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లి ఓటు వేయించేలా సహకరించారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

**ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ: ఎస్పీ రోహిత్‌రాజు**

భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లందు, అశ్వారావుపేటలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుఉన్నాయని ఎస్పీ రోహిత్‌రాజు ఐపిఎస్ పేర్కొన్నారు. బుధవారం పోలింగ్ సరళిని ఆయన పరిశీలించి మీడియాతో మాట్లాడారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఎసఐ యయాతి రాజు ఇతర సిబ్బంది ఉన్నారు.







## అసమాన వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలి: అమర్లపూడి రాము

*దమ్మపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*
భారత్ అమెరికాల మధ్య జరిగిన అసంబద్ధ ఒడం బడికను వెంటనే రద్దు చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత్ అమెరికాల మధ్య జరిగిన ఈ ఒప్పందాన్ని నిరసిస్తూ పిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె దమ్మపేట మండల కేంద్రంలో జరిగే సార్వత్రిక సమ్మెకు అ ఖిలభారత ఐక్య రైతు సంఘం సిపిఐ ఎంఎల్ మస్ లైన్ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ట్రంప్ ఆంక్షలకు లొంగి ˇ భారత్ అమెరికాల మధ్య అసంబద్ధ వడంబడికపై సంతకం" చేశారని, ఈ ఒడంబడికను వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందం మీద సంతకం చేయడం అంటే, భారతదేశ



సార్వభౌమాధికారాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడమే అన్నారు. ఈ ఒప్పందాల వల్ల భారత ప్రజలకు భారత రైతాంగానికి పాడి పరిశ్రమకు, బీమా సంస్థలకు నష్టం వాటిలే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. భారతదేశంలోని చిరు వ్యాపారులు రైతులు విపరీతమైన నష్టాలను చవిచూడవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఒప్పందాలు రద్దయేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో అన్ని రకాల ప్రజాసంఘాలను ఐక్యం చేసుకొని పోరాటాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు.

## పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన డిఎస్పీ

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రత్యేక అధికారి, డిఎస్పీ రవీందర్ రెడ్డి బుధవారం పర్యవేక్షి ంచారు. మొత్తం 22 వార్డులను పరిశీలించిన ఆయన పోలింగ్ సరళి, కేంద్రాల వద్ద ఏర్పాట్లు తదితర అంశాలను పర్యవేక్షి ంచారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిబ్బందితో పర్యవేక్షణ చర్యలు చేపట్టారు. ప్రతీ ఒక్కరూ ప్రశాంతంగా తమ ఓటు హ క్కును వినియోగించుకోవాలని డిఎస్పీ పేర్కొన్నారు.



## క్రూర మృగం దాడిలో లేగ దూడ మృతి

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*
చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో గుర్తుతెలియని క్రూరమృగం దాడిలో పెసరి రాజాకృష్ణ అనే రైతుకు చెందిన పాడి లేగ దూడ మంగళవారం రోజున రాత్రి సమయంలో మృతి చెందినట్లు తెలిపాడు. రైతు మాట్లాడుతూ ఎప్పటిలాగే లేగ దూడను తన వ్యవసాయ పొలం వద్ద వాటి రక్షణ నిమిత్తం పశువుల పాక లో ఉంచి ఇంటికి వచ్చానని తెలిపాడు. తెల్లవారి వెళ్లి చూసే సరికి క్రూర మృగం లేగ దూడ శరీరంలోని కొన్ని భాగాలను మాత్రమే తిని చంపివేసిందని అంటున్నాడు. ఘటనకు సంబంధించిన వివరాలను అటవీశాఖ అధికారులకు తెలుపగా సెక్షన్ బీట్ ఆఫీసర్ సమీనా పర్వీన్ సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాదానికి సంబంధించిన వివరాలను రైతుని అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పాడి పశువులను జాగ్రత్తగా కాపాడుకోవాలని వాటి రక్షణ నిమిత్తం కట్టుదిట్టమైన పశువుల పాకలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రైతుకు తగిన నష్టపరిహారం వచ్చే విధంగా శాఖాపర సహకారం అందించనున్నట్లు వారు తెలిపారు.




## విలువిద్యలో స్వర్ణం పథకం సాధించిన లోహిత శ్రీ

**అభినందించిన గ్రామ పెద్దలు**

*దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :*
పాల్వంచ వేదికగా జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ విలువిద్య పోటీల్లో దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామానికి చెందిన కనకం లోహిత శ్రీ అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పథకం సాధించింది. ఈ సందర్భంగా



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొయ్యల అచ్యుతరావు, మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు లోహిత శ్రీను అభినందించారు. వారు మాట్లాడుతూ హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న పట్వారిగూడెం గ్రామానికి చెందిన లోహిత పాల్వంచలో జరిగిన సీఎం కప్ విలువిద్య మహిళల విభాగం పోటీలలో స్వర్ణం పథకం సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందనలు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయంతో ఆమె రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు. పట్వారి గూడెం పేరును జిల్లా స్థాయిలో నిలబెట్టి నా లోహిత శ్రీని పలువురు ప్రముఖులు, క్రీడాకారులు, గ్రామ పెద్దలు లోహిత శ్రీని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పథకాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

## లక్ష్యాలను సాధించే దిశగా పిఎంశ్రీ నిధులు

**ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి**

*దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :*
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన లక్ష్యాల దిశగా పి ఎం శ్రీ నిధులు ఉపయోగిస్తున్నామని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి తెలిపారు. పాఠశాలకు పిఎంశ్రీ నిధులు రూ : సుమారు 7 లక్షలు మంజూరయ్యాయని అత్యాధునిక అభ్యాస వాతావరణాన్ని అందించి ఆదర్శవంతమైన పాఠశాలగా తీర్చిదిద్ది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు.



అనుభవపూర్వక అభ్యాసానికి తోడ్పడే స్మార్ట్ తరగతి గదులు, మెరుగైన ప్రయోగశాల, డిజిటల్ లైబ్రరీలు, మోలిక సదుపాయాలు, నైపుణ్యాలు, పోషణ సురక్షి తమైన ఆధునిక అభ్యాస వాతావరణాన్ని అందించే ఆదర్శవంతమైన పాఠశాలను సృష్టించి బాలబాలిక అందిస్తున్నామన్నారు. ఆధునిక విద్య, క్రీడ రంగాలతో పాటు స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి టైలరింగ్ విద్యకు ప్రత్యేక శిక్షణ, బాలికల ఆత్మ రక్షణకు కరాటే, ఎరువుల తయారీ, ఉపయోగం వంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థిని విద్యార్థులను విహార యాత్రకు త్వరలో పేపర్ బోర్డు, పామాయిల్ ఫ్యాక్టరీ, పోలవరం, ధవలేశ్వరం ప్రాజెక్ట్ సందర్శనకు తీసుకెళ్తామన్నారు. ఎక్స్పర్ట్ లతో ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నా మన్నారు. పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 34 రోజులు పాటు అల్పాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు.

## కోటిలింగాల జాతరకు విస్తృతమైన ఏర్పాట్లు

### పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టిఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్

*కారేపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

మహా శివరాత్రి సందర్భంగా సింగరేణి మండలం పోలంపల్లి పంచాయతీ పరిధిలో గల కోటిలింగాల జాతరకు సంబంధించి విస్తృతమైన ఏర్పాట్లను చేస్తున్నామని ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ అన్నారు. కోటిలింగాల ఆలయ



పరిసరాలను బుధవారం గ్రామ సర్పంచ్ హేమలతతో కలిసి పరిశీలించారు. జాతర జరిగే సమయంలో జరిగే ఏర్పాట్లను పరిసరాల పరిశుభ్రత పై తీసుకోవాల్సి న చర్యలను సూచించారు. ఈ ప్రాంతంలో అతిపెద్ద జాతరగా భావించి కోటిలింగాల ఆలయాన్ని సందర్శించడానికి 5 మండలాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు రానున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివిధ గ్రామ పంచాయతీల నుండి మూడు పంచాయతీ ట్రాక్టర్లతో పాటు 30 మంది పంచాయతీ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధానంగా జాతరకు వచ్చే ప్రజలకు కల్పించే క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లం వెంకటేశ్వర్లు ఆలయ పరిసరాల వద్ద తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో 13 నుండి హరే రామ నామ సంకీర్తన సప్తాహం

### 14 నుండి 17 వరకు శివకల్యాణోత్సవాలు

### భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ

*కామేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

హరే రామ నామాన్ని సంకీర్తనల రూపం లోవిశ్వ వ్యాప్తం చేసిన మహనీయుడు అవధూతేంద్ర సరస్వతీ స్వామి స్మృతి మందిరం 31వ,వార్షికోత్స వం సందర్భంగామండల కేంద్రమైన కామేపల్లి లో ఈనెల 13వ,తేదీ నుండి 20 తేది,వరకు మంది రంలో అఖండ హరే రామ నామ సంకీ ర్తన సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్లు భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ బుధవారం తెలిపారు. ఈ కార్యక్ర మాన్ని కాళీ



వన ఆశ్రమ పీఠాధిపతి యోగిని చంద్రకాళి ప్రసాద్ మాతాజీ ప్రారంభిస్తారని తెలిపారు. అదే విధంగా 14వ,తేదీ నుండి 17 వరకు శివ కళ్యాణ ఉత్స వాలు జరుగుతాయని దీనిలో భా గంగా 14న పూజా కార్యక్రమాలు నిర్వహి స్తారని,15న మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,శివ కళ్యాణోత్స వాలు జరుగు తాయని తెలిపారు. 16న రుద్రాభిషేకం, రుద్ర హోమం తోపాటు అన్నదానం,17న మంగళవారం అభిషేకం చండీ హోమంతో ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుని కృపకు పాత్రులు కావాల్సి ందిగా శివాజీ విజ్ఞప్తి చేశారు. అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్టు తెలిపారు. సప్తాహం కార్యక్రమం విజయ వంతం కోరుతూ ముమ్మరంగా ప్రచారం కూడా నిర్వహించినట్లు ఆయన వెల్లడిం చారు.



## కార్మిక సంఘాల బంద్‌ను విజయవంతం చేయండి

*తల్లాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

గురువారం జరిగే కార్మిక సంఘాల బంద్‌ను విజయవంతం చేయాలని సిఐటియు, ఐఎఫ్టీయూ నాయకులు సత్తెనపల్లి నరేష్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం ఉన్న బోర్డులను రద్దు చేసి, కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా కార్మికులు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామ అభివృద్ధే మా ప్రధాన లక్ష్యంసర్పంచ్ తమ్ముడపల్లి కుమార్

*ఇనుగుర్తి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

కాంగ్రేస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, ఇనుగుర్తి గ్రామ అభివృద్ధే మా ప్రదాన లక్ష ్యమని స్థానిక సర్పంచ్ తమ్ముడపల్లి కుమార్, ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నాడు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు



నిర్మాణ పనులను సర్పంచ్ కుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోడ్ల నిర్మాణంతో అభివృద్ధికి పునాదులు పడతాయని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తగిన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రేస్ ప్రభుత్వం తోనే సాధ్యమని తెలిపారు. సర్పంచ్ గై బాధ్యతలు స్వీకరించినాక తొలి అభివృద్ధి పనులకు శ్రీకారం తిట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపు లక్షీ ్మకాంత్, వార్డు సభ్యులు వేముల శ్రీను, బూర ఇస్తారి, దేవులపల్లి వెంకన్న, నద్దునూరి ప్రశాంత్, దేవులపల్లి యాకలక్షీ ్మ, పరుపాటి రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కొడకండ్ల నరేందర్, శ్రీరాం చందర్, కిష్టయ్య, నర్స య్య తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి : సీఐటీయు

*ఇనుగుర్తి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

దేశవ్యాప్తంగా నేడు జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఈవో సుదర్శన్ కు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ని అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు అప్పనంగా దారాదత్తం చేస్తూ 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తున్నారని, ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ పిలుపునిచ్చిన నేటి సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఎడ్ల స్వరూప, రాధ, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.






## వైరా మున్సిపాలిటీలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

*వైరా టౌన్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)*



వైరా మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 20 వార్డుల ఓటర్ల సంఖ్య 24689 ఓటర్లు ఉండగా బుధవారం ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు, ఓటు హక్కు వినించుకున్న పురుషులు 9792 వినియోగించుకోగా అదేవిధంగా మహిళలు 10875 మరియు ఇతరులు 1 ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా పోలైన ఓట్లు 20668,..83.71!! గా అధికారులు ప్రకటించినారు. ఓటు హక్కు మన బాధ్యత అనే విధంగా యువతి యువకులు మహిళలు పురుషులు ఉత్సా హంగా పాల్గొన్నారు. అదేవిధంగా వైరాలోని 12వ వార్డుకు చెందిన లోక శ్రీలక్షి ్మ అనే వయోవృద్ధురాలు 99 సం!! వాలంటీర్ సహాయంతోని ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## కామేపల్లి వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ

### వడదెబ్బ బారిన పడకుండా ప్రజలకు జాగ్రత్తలపై అవగాహన కల్పించండి

### టెన్త్, ఇంటర్ విద్యార్థులు భయపడకుం డా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు

### రాసేలా కౌన్సిలింగ్ ఇవ్వండి

### సమర్థవంతంగా వైద్య సేవలు అందించండి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామారావు

*కామేపల్లి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామారావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసు పత్రిలోని ఇన్పేషెంట్ వార్డులు, ల్యాబ్, మందుల నిల్వ గదులను పరిశీలించారు. వైద్య సేవలను రోగులను అడిగి తెలుసు కున్నారు. రికార్డులు రిజిస్టర్ లను పర్యవే క్షి ంచారు. అనంతరం డిఎంహెచ్ఓ వైద్య సిబ్బందికి పలు సలహాలు,సూచనలు చేశారు. వేసవిలో ఎండల తీవ్రత పెరుగు తున్న నేపథ్యంలో వడదెబ్బ బారిన పడ కుండా ప్రజలకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదే శించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలను భయపడకుండాఆత్మవిశ్వాసంతో రాసేలా వారికి ఆరోగ్య ప రమైన కౌన్సి లింగ్ ఇవ్వాలని సూచించా రు. బాధ్యతాయుతంగా సమర్థవంతంగా విధులు నిర్వహించి అందరికీ ఆరోగ్యాన్నిఅందించి ఆదర్శంగా నిలవాలని కోరారు. విధి నిర్వహణలో ఎంత మాత్రమూ అలసత్వంను ప్రదర్శించవద్దని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కే.వెంకటేశ్వర్లు, పల్లె దవాఖాన వైద్యురాలు,హెల్త్ సూపర్వైజర్ రాధాకృష్ణ, స్టాఫ్ నర్స్ పుష్పలత,ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు,హెల్త్ అసి స్టెంట్ గోవింద తిరుమలయ్య, ఏఎన్‌ఎం లు వెంకటరమణ, ఉష, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లిలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం....

### - సత్తుపల్లిలో 77.44, కల్లూరులో 86.97 పోలింగ్

**సత్తుపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :**



సత్తుపల్లి నియోజకవర్గంలో బుధవారం జరిగిన సత్తుపల్లి, కల్లూరు, మున్సిపల్ ఎన్నికలు పై రెండు మున్సిపాలిటీల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలు ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు జరిగింది. ప్రారంభం నుండి పోలింగ్ 15 శాతం నుండి క్రమేపి పెరుగుకుంటూ సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి 77.44 నమోదయింది. మున్సిపాలిటీలో 23 వార్డులలో 48 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 28,830 ఓటర్ల గాను 22 వేల 326 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో మహిళలు 15,195 మంది, పురుషులు 13,620 మంది, ఇతరులు 15 మంది ఓటుహక్కువినియోగించుకున్నారు.



### - కల్లూరు మున్సిపాలిటీలో 86.97...

కల్లూరు మున్సిపాలిటీలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. 20 వార్డులలో 40 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయగా ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ 19 శాతం నుంచి క్రమేపి పోలింగ్ శాతం పెరుగుతూ సాయంత్రం ఐదు గంటలకు 86.97 పోలింగ్ నమోదు కాగా,18,866 మంది ఓటర్ల గాను, 16,408 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా, ఇందులో 9,788 మంది మహిళలు, పురుషులు 9,081 మంది తమ ఓటు హక్కువినియోగించుకున్నారు. 86.97 పోలింగ్ నమోదయింది.

### - ఓటు వేసినఎమ్మెల్యే...

మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పాత సెంటర్ స్కూల్లోనే ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులు బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కుటుంబ సభ్యులు తో జేవియర్ ప్రభుత్వడిగ్రీ కళాశాలలోనూ ఏర్పాటు చేసిన పోలింగ్ బూతు లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు కాకర్లపల్లి రోడ్లో ప్రవేట్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లో తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు.



## కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 40 పోలింగ్ బూతుల్లో పెరిగిన ఓట్లు శాతం

**కల్లూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్, టీఆర్ఎస్, నాయకులు హోరాహోరీగా సమీకరించి ఓట్లు శాతాన్ని భారీగా పెంచారు. 87.08 శాపాన్ని పెంచి పార్టీల వారీగా పోటీ చేసిన అభ్యర్థులు సర్వేలు నిర్వహిస్తూ ఉన్నారు. ఈ ఎన్నికల్లో మున్సిపల్ సిబ్బంది వృద్ధులను, వికలాంగులకు సహాయ చర్యలు నిర్వహించి ఓట్లు శాతాన్ని పెంచేందుకు కృషి చేశారు. బుధవారం ఉదయం ఇరుపార్టీ కార్యకర్తలు కొన్ని వార్డులలో డబ్బు



పంపకాలు ముమ్మరంగా నిర్వహించారు.

## ఫారెస్ట్ అధికారులు పోడు భూములు స్వాధీనం చేసుకోవటాన్ని ఆపాలి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు కందకాలు తవ్వి భూములు స్వాధీనం చేసుకోవడాన్ని వెంటనే ఆపాలని, సాగులో ఉన్న గతంలో సర్వే చేసిన ఆదివాసుల పోడు భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నం చంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయితీ బట్టిగూడెం ఆదివాసుల పోడు భూముల్లో కందకాలు తవ్వడానికి వచ్చిన జెసిబి యంత్రాన్ని ఆదివాసిలు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. పోడు సాగుదారులైన ఆదివాసీలకు తెలంగాణ రైతు కూలి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ మద్దతుగా నిలిచింది. ఈ సందర్భంగా పున్నం చంద్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ ఫారెస్ట్ అధికారులతో విసిగి వేసారి న ఆదివాసులు టిఆర్ఎస్ ను ఓడించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పోడు భూములన్నిటికీ పట్టాలు ఇచ్చి సమస్య పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ మేరకు ఆదివాసులు ఏజెన్సీలో కాంగ్రెస్ కు పట్టం కట్టారని గుర్తు చేశారు. కొంతకాలం పాటు సైలెంట్ గా ఉన్న ఫారెస్ట్ అధికారులు ఇటీవల పోడు భూములలో హడావుడి చేస్తూ.. పట్టాలు లేని భూములన్నీ స్వాధీనం చేసుకుంటామని హెచ్చరికలు చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారుల చర్యలతో తమ భూములు గుంజుకుంటారేమోనని ఆదివాసులందరూ అభద్రతలో ఉన్నారన్నారు.పోడు భూముల సమస్యపై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ ఫారెస్ట్ అధికారులు అప్పటిదాకా ఆదివాసులను కంటిమీద కొనుక్కు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2005 అటవీ హక్కుల చట్టాన్ని, 1/70 చట్టం, పెస చట్టం, సుప్రీంకోర్టు సమతా జడ్జిమెంట్, ఐదవ షెడ్యూలు చట్టాలను అమలు చేయాలని, ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూముల్లో కందకాలు తవ్వడాన్ని వెంటనే నిలిపివేసి, పోడు సాగు భూలన్నిటికీ పట్టాలు ఇవ్వాలని, ఆదివాసులను గొత్తికోయలు అన్న నెపంవేసి సాగుపోడు భూములను గుంజుకోవడానికి నిలిపివేయాలని, ఆదివాసి గ్రామాల్లో రోడ్లు, కరెంటు, ఇంటి పన్నులు ,ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.




## ప్రశాంతంగా కొనసాగిన ఐదు మున్సిపాలిటీల ఎన్నికల పక్రియ

### - పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్త్ పరిశీంచిన పోలీస్ కమిషనర్

**కల్లూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**



జిల్లాలో కొనసాగిన ఐదు మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగింది పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. కల్లూరు, మున్సిపాలిటీలో కొనసాగిన ఎన్నికల నేపథ్యంలో పలు పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోలీస్ బందోబస్తు ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, రామానుజం, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తో పోలింగ్ పక్రియ, బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.

## ముమ్మరంగా ముక్కా , మందు, డబ్బు పంపిణీ నిర్వహించిన ఇరు పార్టీల నాయకులు

**కల్లూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** పురపాలక ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు వారం రోజులుగా రకరకాల ప్రచారాలు చేశారు. చాలా చోట్ల త్రిముఖ, ద్వితీయ పోటీల్లో ఉండగా తమకు అనుకూలంగా ఓట్లు వేయాలని సుక్కా , ముక్కా, నగదు విచ్చలవిడిగా పంపిణీ చేశారు. పట్టణంలో ఓటుకు రెండు నుంచి 3000 వరకు అందజేసినట్లు ఓటర్లలో చర్చలు. కొందరు అభ్యర్థులు రాత్రి పంపిణీ చేయగా మరికొందరు తెల్లవారుజామున పంపిణీ చేసినట్లు సమాచారం. ఉదయం 7:00 నుండి సాయంత్రం 5:00 వరకు ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు, ఈ ఎన్నికలలో కల్లూరు మున్సిపాలి సిబ్బంది , పోలీస్ సిబ్బంది ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లకు సహాయ సహకార అందించారు.



## భద్రాద్రి దేవస్థానంలో నాణ్యమైన అన్నదానం వడ్డించాలి

### - అన్నదాన సిబ్బంది భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలి

### - భద్రాద్రి దేవస్థానం ఈఓకు వినతి

**భద్రాచలం ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కు వచ్చే భక్తులు అన్నప్రసాదాన్ని పరమ పవిత్రంగా భావిస్తుంటారు అని, అటువంటి భక్తులకు సుచి,శుభ్రత లేని ఆహారాన్ని వండిస్తున్నారని, అదేవిధంగా అన్నదానం సత్రం సిబ్బంది భక్తులతో మర్యాదగా నడుచుకోవడం లేదని జాతీయ మానవ జంతు హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధి సనాతన హిందూ ధర్మ గోసేవ ప్రచారక్ టీ.గోవిందరెడ్డి, హ్యూమన్ రైట్స్ హిందూ ధర్మవాది వెలిశెట్టి రామారావు బుధవారం వినతిపత్రం ద్వారా దేవస్థానం కార్యనిర్వహణాధికారికి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇటీవల అనేక మంది భక్తులు నాకు ఈ విషయాన్ని తెలియజేశారని,మేము కూడా స్వయంగా అన్నప్రసాద స్వీకరణకు వచ్చామని, అక్కడ ముందు సిబ్బంది భక్తులను రిసీవ్ చేసుకునే పద్ధతి మంచిగా లేదని,వారు సరైన క్రమంలో అన్న ప్రసాదాన్ని వడ్డించుటలేదని, భక్తులకు క్రమంగా అన్ని పదార్థాలు అందనట్లుగా మరియు ఒకసారి పెట్టుకుంటే వెళ్ళిన తర్వాత ఎవరైనా మళ్ళీ పిలిచిన వారు స్పందించటలేదని, ఏదైనా వివరం అడిగితే సిబ్బంది కొంతమంది దురుసుగా సమాధానం చెబుతున్నారని, అక్కడ పాత్రలు శుభ్రం చేసే విధానం కూడా సరిగా పాటించట్లేదని వాపోయారు. అలా కాకుండా ముందుగా భక్తులు ప్రసాద స్వీకరణ కౌంటర్ కు వచ్చినప్పుడు సిబ్బంది సనాతన హిందూ ధర్మం ఉట్టి పడేటట్లుగా ఆ వాతావరణంలో కనపడేటట్టుగా మంచి స్పందనతో రిసీవ్ చేసుకుని, అన్నప్రసాదాలు వృధా కాకుండా అందరికీ కడుపునిండా పెట్టేటట్లు అక్కడ పాత్రలు, పరిసరాల పరిశుభ్రత పాటించేటట్లుగా చేసి అక్కడ అన్యమతస్తులు కార్యక్రమాలలో లేకుండా మన హిందూ బంధువులుఉండేటట్లుగా చూసి ప్రశాంతమైన వాతావరణం ఉండేటట్లుగా చేయగలరని, పక్కన మురికి కాలువల నిర్వహణ సరిగా లేక దుర్గంధం వాసన వస్తుందని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేటట్లుగా చేసి భక్తుల మనోభావాలకు తగినట్లుగా మంచి శుభ్రత నాణ్యత పాటించేటట్లు చేయగలరని, సిబ్బంది ఎంతో ప్రతిష్ట కలిగిన రామాలయానికి ఎక్కడెక్కడ నుంచో ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తారని, కనుక ఈ విషయాలన్నింటిపై తమరు దృష్టి సారించి నిరంతము అధికారులు పర్యవేక్షణ ఉండేటట్లు చూసి ఇంకా ఎక్కువ మంది భక్తులు ప్రసాదం స్వీకరించేటట్లుగా చేసి దక్షి ణాయోధ్యగా పేరుగాంచిన శ్రీ సీతారామ ఆలయ ప్రతిష్ట మరింత పెంచవలసిందిగా కోరారు.

# వీధి కూరగాయల వ్యాపారుల ప్రాంగణానికి నూతన శోభ

**92 లక్షల నగరపాలక సంస్థ నిధులతో పునర్నిర్మాణం**

**పాత బస్టాండ్ ఏరియాకు కొత్త కళ**

**ఖమ్మం గాంధీచౌక్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

92 లక్షల ఖమ్మం నగరపాలక సంస్థ నిధుల తోటి ఖమ్మం పాత బస్టాండ్ ఏరియాలో గల వీధి కూరగాయల వ్యాపారుల సముదాయానికి పునః ప్రారంభోత్సవం జరిగింది. దీనివలన కూరగాయలు పండించే రైతులకు, వీధి కూరగాయల వ్యాపారులకు, అలాగే కూరగాయల వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉంటుందని నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ వీధి వ్యాపారల ప్రాంగణాన్ని పునర్మించటం వల్ల ఎండాకాలంలో, వర్షాకాలంలో రైతులకి, కొనుగోలుదారులకి ఎలాంటి ఇబ్బంది పడకుండా నగరపాలక సంస్థ ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయం. ఈ ప్రాంగణాన్ని పటిష్టమైన పిల్లర్లు తోటి, టైల్స్ తో అమర్చడం వలన కూరగాయల మార్కెట్ నూతన శోభను సంతరించుకుంది. అందరికీ మరుగుదొడ్లు, రక్షణగా చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, ఆధునిక లైట్ల తోటి మార్కెట్ వెలిగిపోతుంది. ఈ సదుపాయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినందుకు రైతులు, వ్యాపారస్తులు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నారు. గత సంవత్సరం డిసెంబరు లో నిర్వహించిన డ్రాలో 250 మంది కూరగాయల వ్యాపారుల దుకాణాలను కేటాయించి వ్యాపారం చేసుకునే అవకాశం మార్కెటింగ్ శాఖ ఏర్పాటు చేసింది. ఈ ప్రాంతంలో ఆధునిక లైటింగ్ తో మార్కెట్ వెలిగిపోతూ, పాత బస్టాండ్ ప్రాంతానికి సరికొత్త కల సంతరించుకున్నదని రైతులు, ఇటు వ్యాపారస్తులు, వినియోగదారులు హర్షవర్ వ్యక్తం చేస్తున్నారు.






# ప్రభుత్వ కార్యాలయాలలో ఆకస్మిక తనిఖీలు చేసిన ఆర్.టి.ఐ కమిషనర్

**ఖమ్మం ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

సమాచార హక్కు చట్టం ఆర్.టి.ఐ అమలు తీరును పరిశీలించేందుకు రాష్ట్ర కమిషనర్ పి వి శ్రీనివాస్ రావు ఖమ్మం ప్రభుత్వ కార్యాలయాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఎన్ ఎస్ పి క్యాంపు లో ఉన్న సర్కిల్ శ్రీ ఇరిగేషన్ కార్యాలయం, పాత బస్సు స్టాండ్ సమీపం లోని ఖమ్మం ఆర్ డి ఓ కార్యాలయాలలో తనిఖీలు నిర్వహించి ఆర్ టి ఐ రికార్డు లను పరిశీలించారు..ఇరిగేషన్ కార్యాలయాలయంలో ఆర్టిఐ చట్టం ప్రకారం 4(1) బి కింద పదిహేడు అంశాలతో కూడిన సిటిజెన్ చార్ట్ ఏర్పాటు చేయకపోవడం పై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు..ఆర్ టి ఐ చట్టం ప్రకారం క్రింద రికార్డు లను సరిగ్గా నిర్వహించకపోవడం పై ఆసంతృప్తి వ్యక్తం చేశారు.. ఆర్ డి ఓ కార్యాలయం లో ఆర్ టి ఓ రికార్డులను పరిశీలించారు. 4(1) బి ప్రకారం పదిహేడు అంశాల తో కూడిన సిటిజెన్ చార్ట్ ఏర్పాటు చేయకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు.



# వైభవంగా డీఏఈ జాతీయ క్రీడలు ప్రారంభం

**గౌతమీ నగర్‌లో క్రీడాకారుల సందడి**

**దేశవ్యాప్తంగా తరలివచ్చిన క్రీడాకారులు**

**ముఖ్య అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ మహాపా**

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11**

అశ్వాపురంలోని భారజల కర్మాగారం మణుగూరు హెచ్.డబ్ల్యూ.పీ.ఎం వేదికగా 40వ వార్షిక డీఏఈ క్రీడలు మరియు సాంస్కృతిక పోటీలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గౌతమీ నగర్ కాలనీలోని అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్ (ఏఈసీ) క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఈ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలను డీసీఎస్ఈఎం డైరెక్టర్ కె. మహాపాత్ర ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ అణుశక్తి శాఖ విభాగాల నుండి క్రీడాకారులు తరలివచ్చారు. ముంబై, తారాపూర్, రావత్ బటా, కల్పక్కం వంటి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు తమ ప్రతిభను చాటనున్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా డైరెక్టర్ మహాపాత్ర మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, వివిధ విభాగాల సిబ్బంది మధ్య సమన్వయం, స్నేహభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఫిబ్రవరి 11 వ తారీఖు ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ క్రీడా పోటీలు 13 వ తారీఖు అనగా మూడు రోజుల పాటు జరిగే ఈ అథ్లెటిక్స్ పోటీల్లో విజేతలకు ముగింపు వేడుకలలో బహుమతులు ప్రదానోత్సవంతో ముగియనున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్. డబ్ల్యూ.పీ.ఎం. జనరల్ మేనేజర్ జి. శ్రీనివాస్, డీజీఎంలు జగన్నాథ శర్మ, రఫీక్ అహ్మద్, మోహన్ కుమార్, సీఏఓ లక్ష్మీదేవి, కన్వీనర్ ప్రదీప్ మన్యం మరియు భారీ జల కర్మాగార అధికారులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్‌లో జగ్గు తండ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన హక్కు ఓటు హక్కు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మన గళాన్ని వినిపించడానికి ఓటు హక్కు శక్తివంతమైన సాధనం అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు తెలిపారు.



పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, భద్రతా ఏర్పాట్లు, అవసరమైన సిబ్బంది నియామకం వంటి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వృద్ధులు, వికలాంగులు మరియు ప్రత్యేక అవసరాలు ఉన్న ఓటర్ల కోసం వీల్‌చైర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అన్ని వర్గాల ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా త్వరితగతిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు వేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కొత్తగూడెం, ఇల్లందు, అశ్వారావుపేటలలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళని పరిశీలించి అక్కడ విధుల్లో ఉన్న అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలతో పాటు ఇల్లందులో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తును పరిశీలించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలు వద్దగట్టి పోలీసు భద్రత

**ఏసీపీ వసుంధర యాదవ్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ**

**సత్తుపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో బుధవారం జరిగిన సత్తుపల్లి కల్లూరు మున్సిపల్ ఎన్నికల్లో 43 వార్డులలో కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కల్లూరు మున్సిపల్ ఎన్నికల్లో పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు , రామానుజం, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ, లతో సందర్శించారు. అనంతరం పోలింగ్ ప్రక్రియ, బందోబస్తు ఏర్పాటుపై కమిషనర్ వారితో చర్చించారు. పై రెండు మున్సిపాలిటీలోని ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగిసింది.



సత్తుపల్లిలో 23 వార్డుల గాను 48 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట మైన పోలీస్ బందోబస్తుని ఏర్పాటు చేసి కల్లూరు ఏసీపి వసుంధర యాదవ ఐపిఎస్ పర్యవేక్షణలో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ముగ్గురు ఏసీపీలు, ముగ్గురు సీఐలు, 12 మంది ఎస్ఐలు, 200 మంది సిబ్బంది ఈ బందోబస్తులో పాల్గొని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద విద్యుత్తు అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ డీఈ రాములు ఆధ్వర్యంలో ఏడీఈ ప్రసాద్ బాబు, ఏ ఈ శరత్, లా ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద గంగారం వైద్య శాఖ అధికారి డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు పోలింగ్ సిబ్బందికి పోలింగ్ ఏజెంట్లకు, పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలక్కుండా మున్సిపల్ కమిషనర్ కే నరసింహ ఆధ్వర్యంలో సిబ్బంది షామియానాలతో పాటు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.